SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక
స్వర్ణోత్సవ సంచిక
గ్రంథాలయ ప్రతి
మీ గ్రంథాలయములందు తప్పక ఉండదగినది. కొద్ది ప్రతులు మాత్రమే గలవు. వెంటనే యీ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనండి.
ప్రతి వెల రు 7—50 పోస్టేజి రు 2—00
గాంధీనగర్, విజయవాడ-3 } మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆంధ్రపత్రిక

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను నమ్మదముగాను తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు.
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజన్సీలు కలవు.
బ్రాంచి:- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

Regd: No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 215

విజయవాడ, సోమవారం 7-11-1966 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 10 పైసలు

కలకత్తా-మద్రాసుల మధ్య సరాసరి రైలు ప్రయాణాలకు ఇంకా అవరోధం

శనివారం రాత్రి మేడపాడు రైల్వే స్టేషన్ దగ్ధం: కొవ్వూరులో అల్లరి

వాల్తేరువరకు హౌరా జనతా నడక

హైదరాబాద్, నవంబర్ 6

కలకత్తా—మద్రాసులమధ్య సరాసరి రైలు ప్రయాణాలకు ఇంకా అవరోధాలు కలవని ఆగ్నేయ రైల్వే అధికారులు నేడు ప్రకటించారు.

కోపోద్రిక్తులయిన ప్రజలు విజయవాడ డివిజన్‌లోని మేడపాడులో రైల్వేస్టేషన్ భవనానికి శనివారం రాత్రి నిప్పు అంటించారని ఇక్కడి దక్షిణ మధ్యరైల్వే అధికారులద్వారా తెలియవచ్చింది.

ఇంజనీరింగ్ పనికాలుగల వ్యాన్‌ను జనం ప్రజ్వలింపజేసి అందులోని అసంఖ్యాకమైన పనిముట్టులను అపహరించుకొని పోయారు.

కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో స్త్రీల విశ్రాంతి గదిని కూడా జనం ధ్వంసం చేశారు.

రాజమండ్రివద్ద రైళ్ళను నిలిపివేయగలమని విద్యార్థులు చేసిన బెదరింపు దృష్ట్యా 3—అప్ హౌరామద్రాసు మెయిల్‌ను సామర్లకోట వద్ద అధికారులు నిలిపివేశారు. 9—అవురా—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను సామర్లకోట సమీపంలో నిలిపివేశారు. 3—అవురా మెయిల్‌లో ప్రయాణం చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు రైల్వే మహిళా సంస్థ విజయవాడలో ఉచితంగా ఆహారాన్ని పిల్లలకు పాలను పంచిపెట్టింది. వైద్య సహాయం కూడా అవసరమైన వారికి అందజేయబడింది.

విజయవాడ డివిజన్‌లో రైళ్ళ రాకపోకలలో ఎలాంటి మార్పులేదని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. సికింద్రాబాద్ డివిజన్‌లో మరి కొన్ని రైళ్లు నేడు నడుస్తున్నాయి.

ఆగ్నేయ రైల్వే ప్రకటన

కలకత్తా, నవంబర్ 6 : అక్టోబర్ 28 వ తేదీన మద్రాసునుంచి బయలుదేరిన 4 డౌన్ మద్రాసు హావురామెయిల్ నేటి మధ్యాహ్నం హావురా చేరగలదని ఆగ్నేయ రైల్వే ప్రజా సంబంధాల అధికారి ప్రకటించారు.

అక్టోబరు 29వ తేదీన అనకాపల్లిలో ఆగిపోయిన ఈ మెయిలు నిన్న 2—05 గంటలకు అక్కడనుంచి బయలుదేరింది.

అక్టోబరు28వ తేదీన హావురానుంచిబయలుదేరి వాల్తేరు సమీపంలో నిలిచిపోయిన హావురా మద్రాసుమెయిల్ నిన్న మధ్యాహ్నం మద్రాసు బయలుదేరింది. ఆవురానుంచి మద్రాసుమెయిల్‌ను నిన్నకూడా నడపలేదు. మద్రాసు ఎక్స్‌ప్రెస్, మద్రాసు జనతాలను బెర్హాంపూర్ వరకు నడుపుతున్నారు.

—:o:—

నేడు కూడా మెయిల్ ప్రయాణం రద్దు

కలకత్తా, నవంబరు 6 :

ఆంధ్రప్రదేశ్‌లోని అనిశ్చిత పరిస్థితులు దృష్ట్యా నేడు కూడా హౌరా—మద్రాసు మెయిల్‌ను నడపరాదని ఆగ్నేయ రైల్వే నిర్ణయించినట్లు అధికారయుతంగా ఇక్కడ తెలియవచ్చింది.

37—హావురా—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్సు, 89—హావురా—మద్రాసు ఎక్స్‌ప్రెస్ వరుసగా వాల్తేరు, బరంపురంలో రద్దు నడుపుతున్నారు. ఈ రెండురైళ్లు హావురాలో బయల్దేరాయి.

అనకాపల్లినుంచి బయల్దేరిన 4 డవున్ మద్రాసు మెయిల్ నేటిరాత్రి ఎనిమిదింటికి ఇక్కడకు చేరుతుంది.

పామర్రుకోటనుంచి బయల్దేరిన మద్రాసు—హావురాఎక్స్‌ప్రెస్ రేపు ఉదయం హావురాకు చేరుకొంటుంది. పామర్రుకోటలో నిలిచిపోయిన జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులు ఈ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తారు.

—:o:—

రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

ప్రదేశ్ ఎన్నికల సంఘం పరిశీలన నేటితో పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6: ప్రదేశ్ ఎన్నికల సంఘం నేడు గాంధిభవన్‌లో సమావేశమై హైదరాబాద్ పట్టణం, గుంటూరు, కరీంనగర్ జిల్లాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించింది.

ప్రత్యర్థివర్గ సభ్యులు నేటి సమావేశానికి కూడా హాజరుకాలేదు.

ఎన్నికల సంఘం రేపు ఉదయం 11 గంటలకు మరల సమావేశం అవుతుంది.

ఎన్నికల సంఘం జాబితాలో అభ్యర్థులను సిఫార్సు చేయడానికి, నిరాకరించడానికి గల కారణాలు సహా అన్ని వివరాలనూ కేంద్ర పరిశీలకుడు శ్రీ డి. ఆర్. చవాన్ ఢిల్లీకి తీసుకువెడతారు.

ఇదివరలో పరిశీలించిన మిగిలిన జిల్లాలలో మిగిలిన దరఖాస్తులను కూడా నేడు పరిశీలించారు.

లోక్‌సభకు 6, 7 స్థానాలకు, అసెంబ్లీకి 20 వరకు స్థానాలకు యిక దరఖాస్తులను పరిశీలించవలసివుంది. ఈ పరిశీలన రేపు పూర్తి కాగలదని తెలుస్తోంది.

రాష్ట్రపతి ఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, నవంబరు 6 : రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇండోర్ సందర్శన అనంతరం నేడు రాజధానికి తిరిగి వచ్చారు.

ఉస్మానియా అధ్యాపకుల సమ్మె కొనసాగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 6 : రేపు కూడా పనిలోకి వెళ్లరాదని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపక సంఘం లీగ్ నిర్ణయించిందని సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. సత్యనారాయణ తెలిపారు.

సౌరభ్య సంఘం రేపు సమావేశమై విశ్వవిద్యాలయ స్వాతంత్ర్య ప్రతిపత్తి సంరక్షణకు చేపట్టవలసిన కార్యక్రమాన్ని గురించి పరిశీలిస్తుంది.

—:o:—

బందరులో అమృతరావు దిష్టిబొమ్మ దహనం

బందరు, నవంబరు 6: విశాఖలోఉక్కు ఫ్యాక్టరీకొసం గత 31 వ తేదీనుండి నిరాహారదీక్ష చేస్తున్న విద్యార్థులు నిన్న సాయంత్రం నిషేధాజ్ఞలను ఉల్లంఘించి పూరేగింపు జరిపారు. శ్రీ అమృతరావు దిష్టిబొమ్మను కూడా తగులబెట్టారు. పోలీసులు అక్కడకు చేరగానే వారు చెల్లాచెదురయినారు.

ఢిల్లీలో ప్రధాని గృహంవద్ద నిరశన దీక్షకు అమృతరావు సంకల్పం

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, నవంబరు 6

శ్రీ అమృతరావు నేడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి ఒక తంతి ఇస్తూ, తాము ఒకటి రెండు రోజులలో ఢిల్లీ వచ్చి, ఆమెను (ప్రధానిని) కలిసికొని, విశాఖలో ఐదవ ఫ్యాక్టరీ నెలకొల్పవలసిన అవసరాన్ని గురించి వివరించగలనని తెలిపారు.

ఈ విషయమై అవసరమైతే తాము దీక్షను కొనసాగించగలనని కూడా ప్రధాని నివాస భవనం ముందు నిరాహార దీక్షను శ్రీ అమృతరావు యీ తంతిలో పేర్కొన్నారు.

చైనా-రష్యా ఒప్పందం

విజ్ఞానశాస్త్ర సాంకేతిక రంగాలలో సహకారం

పెకింగ్, నవంబర్ 6: విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాలలో సహకరించేందుకు పీపుల్స్ చైనా, సోవియట్ యూనియన్ నేడు ఒక ఒప్పందంమీద సంతకాలు చేశాయని నవచైనా వార్తా సంస్థ తెలియజేసింది.

విజ్ఞాన శాస్త్ర సాంకేతిక సహకార వ్యవహారాలకు సంబంధించిన చైనా సోవియట్ సంఘం 15 వ సమావేశం ఇటీవల జరిగింది

—:o:—

రాజమండ్రి రైల్వే స్టేషను దగ్ధంచేయడానికి యత్నం

144 వ సెక్షన్ అమలు: తూర్పుగోదావరి జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి

రాజమండ్రి, నవంబరు 6 : రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో స్త్రీల విశ్రాంతి మందిరానికి జనం నిప్పుపెట్టటం, ట్రంకు రోడ్డులో టెలిగ్రాపు తీగెలను తెంచి వేయటం జరిగిన దరిమిలా, శాంతి భద్రతలకు భంగం కలిగే సూచనలు కనిపించినందున, సబ్ డివిజన్ మేజిస్ట్రేట్ గత రాత్రి రాజమండ్రి, ధవళేశ్వరం కేంద్రాలుగా ఐదు మైళ్ళ చుట్టుపట్ల ప్రాంతాలలో రికాస్మృతి 144 సెక్షన్ ను అమలు చేస్తూ ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉత్తర్వు 15 రోజులపాటు అమలులో ఉంటుంది. స్థానిక అఖిలపక్ష కార్యాచరణ సంఘం వారు అంతకు మునుపు శ్రీ ప్రకాశం విగ్రహం వద్ద నిరాహారదీక్ష సాగిస్తున్న జట్టు స్థానే ఈ ఉదయం కొత్తజట్టును ప్రవేశపెట్టారు. ఇంతకుముందు జట్టులో శ్రీ వై. బ్రహ్మారావు ఐదు రోజుల పాటు, శ్రీ వై. వీరరాజు మూడు రోజుల పాటు, నిరశనవ్రతం నిర్వహించారు. కొత్త జట్టులో డా. పి.నుబ్బారావు, శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీ బి. వెంకటస్వామి, వి. తాతారావు, శ్రీ ఎన్. వీరభద్రరావు, శ్రీ కె. రాములు, శ్రీ పి. దానయ్య, శ్రీ కె. ప్రకాశరావు ఉన్నారు. కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రమంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ, కార్మిక నాయకుడు శ్రీ కె. రామారావు, రిక్షా యూనియన్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సుబ్బారావు ముఖ్యమంత్రికి నిన్న టెలిగ్రామ్ ఛార్జీలు. రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీ వి. వెంకట్రామయ్య ఒక ప్రకటన చేస్తూ, కాంగ్రెసులో మరి రాజకీయాలు ఉక్కు కర్మాగారం సమస్యను ధ్వంసం చేశాయనీ, శ్రీ సంజీవరెడ్డిసహా కేంద్రంలోని ఆంధ్రమంత్రులు యావన్మందీ ఆంధ్రుల లక్ష్యానికి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆర్ట్స్‌కాలేజీ విద్యార్థులు గత సాయంత్రం పూరేగింపు బయలుదేరనీయడానికి ప్రయత్నించారు గాని, సబ్‌కలెక్టరువచ్చి నచ్చచెప్పటంవల్ల ఆ ప్రయత్నం నిర్విషయమయింది. కాని ఆ తరువాత వారు ఆగ్రహభరితులై ప్రధానమంత్రి బొమ్మను తగులబెట్టారు.

తూర్పుగోదావరి జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి

హైదరాబాదు, నవంబరు 6 : వివిధ ప్రాంతాలనుంచి ఇక్కడికి వస్తున్న అధికార పూర్వక సమాచారాలనుబట్టి తూర్పుగోదావరి జిల్లాలో పరిస్థితి ఉద్రేకంగా ఉంది.

గత రాత్రి విద్యార్థులు మండపేట పోస్టాఫీసు రికార్డులను తగ్గంచేసి, గోడగడియారాన్ని పాడుచేశారు. ఆఫీసును దగ్ధం చేయడానికి ప్రయత్నించారు. పోస్టాఫీసుచుట్టూ కాపలా ఉన్న పోలీసులకు గాయాలు తగిలాయి.

కాకినాడ, తుని, అమలాపురం

కాకినాడలో గతరాత్రి ఒక మూక పబ్లిక్ నిర్మాణకేంద్రానికి వెళ్లి దానిని వెంటనే మూసివేయవలసినదిగా కోరారు. ఈ వెళ్ళిన వారిలో విద్యార్థులు కూడా ఉన్నారు.

రాజమండ్రి, అమలాపురం, తునిపట్టణాలలో నిరాహారదీక్షలను కొనసాగిస్తూనే ఉన్నారు.

రాజమండ్రిలో రైల్వే స్టేషన్‌కు నిప్పు పెట్టడానికి ప్రయత్నం జరగగా 144 సెక్షన్‌ను అమలు చేశారు.

పెద్దాపురం, జగంపేట, అమలాపురం, సామర్లకోటలలోని విద్యార్థులు ఆందోళన కొనసాగించాలని కోరుతున్నారు. ఈప్రదేశాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ దిష్టిబొమ్మలను తగులబెట్టారు.

—:o:—

న్యూఢిల్లీ, నవంబరు 6 : శ్రీమతి అరుణ ధాధీచి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ జనరల్ జె. ఎన్. చౌధురికిఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఒక సంతాప సందేశం పంపారు.

గుంటూరులో దహన కాండకు బాధ్యులు

పురపాలకసంఘ తీర్మానం: తీవ్రంగా తర్జన భర్జన; అధికారులపై ఆరోపణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి గుంటూరు, నవంబర్ 6 :

అక్టోబర్ 31 వ తేదీ రాత్రి 7 గంటలకు కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకోసం దుండగులతో కలసి కుట్రపన్ని ఒక పథకం ప్రకారం దహనకాండ జరిపినందున పురపాలక సంఘం కార్యాలయం, కొత్త, పాత భవనాలు, గ్రంథాలయం, సామగ్రి విధ్వంసమైనందువల్ల విచారం వ్యక్తపరుస్తూ స్థానిక పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో నిన్న తీర్మానించింది.

సమావేశానికి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. లంకమ్మనాయుడు అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం కార్యాలయానికి ముప్పు వాటిల్లగలదనే భీతితో కార్యదర్శి శ్రీ టాకూర్‌లాల్ పోలీసు అధికారులకు తెలియజేసినా వారు ఎట్టి చర్య తీసుకోనందుకు పలువురు సభ్యులు విశేషంగా విమర్శించారు. తీర్మానం అధికారవర్గానికి చెందిన పద్ద శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కామరాజ, శ్రీ కె. వేంకటేశ్వరరెడ్డి, శ్రీ ఎం.ఎ. సలాంగారలు ప్రతిపాదించారు. అధికారపక్ష సభ్యులకు ప్రతిపక్ష సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి.

పోలీసు అధికారులు అవసరమైన విధంగా రక్షణ కల్పించనందున 10 లక్ష రూపాయల విలువగల ఆస్తికి నష్టం వాటిల్లినదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. సాహసంతోను, పట్టుదలతోను ప్రమాదాన్ని నివారించడానికి కృషిచేసిన పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ టాకూర్‌లాల్‌ను తీర్మానంలో అభినందించారు.

పోలీసు అధికారుల ఆలక్ష్య వైఖరిని విశేషంగా గర్హించారు.

తీర్మానంలో పేర్కొన్న రాజకీయపక్షాలు దుండగులతో కలసి అన్న వాక్యంలో రాజకీయ పక్షాలు అనే పదాన్ని తొలగించాలని, అదే విధముగా పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ పేరు తొలగించాలని శాసనసభ్యుడు శ్రీ కె. నాగయ్య తీర్మానానికి సవరణ ప్రతిపాదించగా శ్రీ కె. మల్లయ్యలింగం బలపరిచారు. ఇదే విధమైన సవరణకుసవరణను శ్రీ లక్కరాజు సూర్యనారాయణశర్మ ప్రతిపాదించగా శ్రీ పి. వెంకటేశ్వరరావు బలపరిచారు. తీర్మానంలో 7వ భాగాన్ని కూడా తొలగించాలని శ్రీ నాగయ్య, శ్రీమల్లయ్యలింగంగారలు సవరణ ప్రతిపాదించారు.

అక్టోబరు 31వ తేదీన కమ్యూనిస్టు జెండాలు ఎత్తుకొని పూరేగింపు జరిపి జిన్నాటవర్ వద్ద శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కామరాజ, శ్రీ అశోక్‌మెహతాగారల దిష్టిబొమ్మలను దహనం చేసినందున పట్టణంలో ఉద్రిక్తతకు కారణమని తీర్మానం ఏడవ భాగంలో పేర్కొనబడింది.

సవరణలను సభవారు తోసివేశారు. సవరణకు అనుకూలంగా ఏడుగురు, ప్రతికూలంగా 18 వోట్లు చేయగా వీగిపోయింది. తీర్మానాన్ని ఆమోదముకు పెట్టడంతో ప్రతిపక్ష సభ్యులు సభనుంచి వెళ్లిపోయారు.

అంతకుముందు శ్రీ యంగలపెట్టిరుగు సత్యయ్య చర్చను ప్రారంభిస్తూ ఉక్కు ఫ్యాక్టరీపట్ల కేంద్ర ప్రభుత్వానికి అసమ్మతి తెలియజేయటానికి ప్రారంభమైన ఉద్యమం దహనకాండగా మారిందన్నారు. ఒక రాజకీయపక్ష పథకం ప్రకారం కుట్రపన్ని 100 ఏండ్లనాటి రికార్డులు నాశనం చేశారన్నారు. గడ్డి పలుగులు లేవడం, పెట్రోలు, కిరసనాయిలు పోసి తగులబెట్టడంవల్ల కుట్ర వుందనే విషయం స్పష్టమవుతున్నదని ఇది అంతా అప్పుటికప్పుడు వచ్చిన ఆవేశం కాదని శ్రీ తిరుపతయ్య ఆరోపించారు. కార్యదర్శి రెండుసార్లు కోరినా పోలీసు సహాయం లభించలేదని పోలీసుశాఖ చూస్తూ వూరుకున్నదా అనిపిస్తోంది అని శ్రీ తిరుపతయ్య విమర్శించారు. ఈ పరిస్థితులు సంభవించడానికి వెనుక కుట్ర ఉందని, ఉక్కు కర్మాగారంకోసం ఇంతటి అక్కృత్యాలు జరగవలసిన అవసరములేదని శ్రీ తిరుపతయ్య చెప్పారు.

శ్రీ ఎం.ఎ. సలాం మాట్లాడుతూ, శ్రీ అమృతరావు జరిపిన సత్యాగ్రహంవల్ల ఒక్క అడుగుకూడా ముందుకు వెళ్లలేకపోయామన్నారు. కొన్ని రాజకీయ పక్షాలు అవకాశం చూసుకుని దోపిడి చేశాయని విమర్శించారు. పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన హింసాకాండ విషయంలో ఒక రాజకీయ పక్షానికి బాధ్యత ఉందని శ్రీ సలాం ఆరోపించారు.

శ్రీ లక్కరాజు సూర్యనారాయణశర్మ మాట్లాడుతూ, ఒక పార్టీమీద ఇంకొక పార్టీదు మొత్తిపోయడానికి ఈ సమావేశం ఏర్పాటు అయినట్లు కన్పిస్తున్నదని

(మిగతా 2 వ పేజీలో)

అతివాద, మితవాద ఎం.ఎల్.ఎ.ల రాజీనామా

ఉభయ కమ్యూనిస్టుపార్టీల ఆదేశం: మితవాద ఎం. పి. లు కూడా రాజీనామా

హైదరాబాద్, నవంబర్ 6 :

విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుచేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రదర్శించిన ప్రజా వ్యతిరేక వైఖరికి నిరసనగా శాసన సభలోని అతివాద కమ్యూనిస్టుపార్టీ సభ్యులను, వారికి మిత్రులుగాఉన్న ఇతర సభ్యులను వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ అతివాద కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సంఘం తాలూకా కార్యదర్శివర్గం నేడొక ప్రకటన చేసింది.

శాసనసభ్యత్వాలకు, పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామాలను ఇవ్వవ సిందని తమ పార్టీ సభ్యులను మితవాద కమ్యూనిస్టు పార్టీ కూడా నేడు ఆదేశించింది.

అతివాదుల ప్రకటనలో ఇలా ఉంది.

ఆ ప్రకటనలో ఇలా ఉంది : 'కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రప్రజలపట్ల అపచారం చేసింది. రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి చేసేందుకు కృషిచేయకపోగా, ప్రజల ఉద్యమాన్ని రక్తపాతంలో ముంచెత్తడానికి ప్రయత్నించింది. రాష్ట్రంలోని వివిధప్రాంతాలకు పైన్యాన్నికూడా తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయములో రాష్ట్రానికిగల న్యాయమైన కోరికను సాధించలేకపోగా, ఇందుకై జరుగుతున్న ఉద్యమం పతాకస్థాయిని అందుకున్న తరుణంలో మోసగించి, వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నించింది.

"కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పాలిస్తున్నవారు కాంగ్రెసువారులే. అందువల్ల ఈ రాష్ట్రప్రజలపట్ల జరిగిన అపచారానికి వారే బాధ్యులు. వారు ప్రజలకు ద్రోహం చేశారు. ఆ కారణంచేత ప్రజలకు ప్రాతినిధ్యం వహించే హక్కును కోల్పోయారు. అందువల్ల లోక్‌సభకు లేదా రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన కాంగ్రెసువారులు తక్షణంరాజీనామాచేయాలని మేము కోరుతున్నాం. రాష్ట్రప్రజలు తమ ఈ కోరికను ఎలుగెత్తి చాటగలరని మేము ఆశిస్తున్నాం.

ప్రజలకు ద్రోహం చేసినవారు కాంగ్రెసువారులే అయినా, అధికారపక్షంపట్ల తమ తీవ్ర నిరసన వ్యక్తంచేయటంలో ప్రతిపక్ష సభ్యులుకూడా ప్రజలతోపాటు వ్యవహరించవలసిన సమయం వచ్చిందని మేము అభిప్రాయపడుతున్నాం. ప్రజలను నిలా కిణ్వంగాచంపించినందుకు, రాష్ట్రానికి ఉక్కు ఫ్యాక్టరీని నిరాకరించినందుకు నిరసనగా, లక్ష్య ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ్యులు రాజీనామా ఇవ్వటం సముచితమని సెక్రెటేరియెట్ భావిస్తున్నది.

"ఇందుకు అనుగుణంగా శాసనసభలోని అతివాద కమ్యూనిస్టుపార్టీ సభ్యులను వారికి మిత్రులుగా ఉన్న సభ్యులను సభాపతి సుబ్బారెడ్డి తమ రాజీనామా పత్రాలను తక్షణం ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీకార్యదర్శికి లిజిస్టర్ పోస్టులో పంపవలసిందని సెక్రెటేరియెట్

(మిగతా 5 వ పేజీలో)

రాజీనామా చేయాలని విశ్వనాథం నిర్ణయం

విశాఖపట్టణం, నవంబరు6; ఐదవ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయదగు స్థలం విషయంలో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుంటే తప్ప, శాసన సభలో తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని ఆంధ్ర ప్రజా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిశ్చయించుకున్నారు.

వియన్నా, (ఆస్ట్రియా), నవంబర్ 6: కారిస్‌థియా, తూర్పు టైరోల్‌లో వరదల వల్ల 10 మంది పిల్లలతో సహా 22 మంది మరణించారు. వాతావరణం పెరుగుపడుతున్నప్పటికీ, హిమశిలా ప్రాంతం జరుగగలదని భయపడుతున్నారు. వరద బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం పడుతోంది.

విద్యార్థులకు నిర్ణీత జీవిత లక్ష్యం

క్రమశిక్షణ అత్యావశ్యకమని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

ఇండోర్ నవంబరు 6 :

విద్యార్థులు క్రమశిక్షణ పాటించి, జీవిత లక్ష్యాన్ని తామే నిర్ణయించుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్బోధించారు.

ఇండోర్ యూనివర్సిటీలో ప్రథమ స్నాతకోపన్యాసమిస్తూ విద్యార్థులకు నిర్ణీత లక్ష్యంలేక పోవడం వల్ల జీవితానికి కూడా ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన అన్నారు.

విద్యార్థులు దేశానికి క్రమశిక్షణ గల సేవకులుగా రూపొందాలని, ప్రజాస్వామ్య పునాదిని పటిష్ఠం చేసేందుకు సహాయపడాలని ఉద్బోధించారు.

విద్యార్థులలో వీరకన్నైన స్వార్థ ప్రయోజనమున్నా, క్రమ శిక్షణ గల సేవకులుగా వ్యవహరించక పోయినా, వారు నిజమైన ప్రతినిధులుగాని, లేదా నిజమైన విద్యార్థులు కాని కాజాలరన్నారు.

విద్యార్థులు తమ ముందు కొన్నిసూత్రాలను పెట్టుకోవాలని కోరారు.

పనామాలో వరదలు: 11మంది మృతి

పనామాసిటీ,నవంబరు6 : పకోజా, చోరుసులు పొంగి పారటం వలితంగా 11 మంది మరణించారు. 180 మంది జాడ ఇంకా తెలియడంలేదు. మూడు గ్రామాలు పూర్తి మయమైనాయి. పెక్కు పంటనేలలు ధ్వంసమైనాయి.

దీపావళికి 10 % స్పెషల్ రిబేటు
అన్ని రకాల
కోప్-ఫాబ్రిక్స్
చేనేత వస్త్రాలపై
ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ గల మా విక్రయశాలలలోనూ, ఈ సంఘానికి అనుబంధమైన అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాలలోనూ ప్రస్తుతం అమలులో వున్న 5 పైసల రిగ్గింపు గాక ప్రతి రూ. 1 కి మరో 5 పైసలు రిబేటు ఇవ్వబడును.
1-11-66నుండి21-11-66వరకు రు.1కి 10 పైసల రిబేటు
కోప్ ఫాబ్రిక్స్ విరివిగా కొని ఆదా చేయండి
ఆంధ్ర చేనేతసహకార సంఘం లిమిటెడ్.
విజయవాడ — 3.

గిరిజాగ్రేప్సు
3,4,5 తరగతులకు ప్రతిగ్రేడునందు అర్హతసంపాదించుటకు ఉపయోగపడుతుంది!
ఉదయ్ మీ ప్రపుత్రి!

శంకర్ బ్రాండ్ పోర్టులాండ్ మరియు పోజులానా సిమెంటు
తెప్పి స్టాకునుండి లభించును
రయాన్ ట్రేడర్స్ (ప్రై) లిమి
61, శంభుదాస్ వీధి,
మద్రాసు - 1.
ఫోన్: 21641 & 22187.

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరుప్రజల సౌలభ్యమునుబట్టి
పర్యటన కార్యక్రమము
మీజబ్బులన్నింటికీ
కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మ
వైద్యవాచస్పతిని సంప్రదించండి
శాఖపట్టణం : 7 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ పూటి, డాబాగార్డెన్స్, ఫోన్ : 2331.
రాజమండ్రి : 8 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతినివాస్, బోర్డింగ్ & లాడ్జింగ్, ఫోన్ : 267.
విజయవాడ : 9, నవంబరు (ఉ. 7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా. 7.00) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధీనగర్, ఫోన్ : 286.
గుంటూరు : 10, నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, ఫోన్ : 181.
నెల్లూరు : 11, నవంబరు (ఉ. 7.30 నుండి సా. 4.00) శ్రీ కోమలాడ్డి, కెనరాబ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కెరురుగా ఫోన్ : 376.
క్షణం కూడ ఆలస్యము కాకుండుటకు రు. విమానంలో ప్రయాణం చేయుదురు.
పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి వైద్య సలహాలను పొందండి.
గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * సరళములదుర్బల్యము * మూర్ఛ * క్షయము * జీర్ణశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * వంధ్యవ్యాధులకు ఇతర క్రమములైన అనేక వివరణలకు :
KALPA PHARMACY,
Navaratna Chowk,
JULLUNDUR CITY.
KP-NP-43A

పెద్దపసపుల పంచాయితి - టెండరు నోటీసు

ఈ దిగువ కనిపించు పనులకు కడపజిల్లా, జమ్మలమడుగుతాలూకా పెద్దపసపుల పంచాయితి ప్రెసిడెంటుగారిచే 15-11-66తేది సాయంత్రము 4గంటలకులోగా టెండరు డిపాజిట్ చెల్లించిన సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు కండిషనులు స్కీము పనిచేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

క్రమ సం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్
		రూ.	రూ. పై.
1.	సరాబు సుబ్బరాయుని ఇంటినుంచి ఎర్రల జయరామి రెడ్డి ఇంటివరకు బండల పరువు వేయుట	1800/—	90—00
2.	వెన్నపూస చెన్నారెడ్డి ఇంటినుంచి చెక్కాపెద్ద వోబన్న ఇంటివరకు బండల పరువు వేయుట.	1950/—	97—50
3.	ముల్లాగొసాబు యింటినుంచి కుడుపుల వాగిరెడ్డి యింటివరకు బండల పరువు వేయుట.	1000/—	50—00
4.	పొట్టా సుబ్బన్న ఇంటినుంచి రామస్వామి దేవాలయమువరకు బండల పరువు వేయుట.	1500/—	75—00

పంచాయితి ఆఫీసు, పెద్దపసపుల, 1—11—66 } (సం. కె వెంకట సుబ్బారెడ్డి. ప్రెసిడెంటు.

హెచ్. ఎం. సి.
"దీపావళి బహుమతి పథకం"
ఈ సంవత్సరం కూడా గలదని తెలియజేయుచున్నారు. ఆ శాఖ భంగము కాకుండుటకు నేడే ఆర్డరు పంపండి. ఈ పథకము దీపావళి వరకు (25—11—66) మాత్రమే అమలులో నుండును.

ఈ సైజులో ప్రింటింగ్ మెషిన్ ఏదైనా కొనిన	8"X12"	10"X15"	12"X18"	14"X22½"
	ధర రు.2800	ధర రు.3340	ధర రు.4000	ధర రు. 4950
ప్రతిమెషీనుతో ఒక సైల్ స్టిచ్చింగ్ మెషిన్ ఉచితం	5/16" ఎత్తున విలువ రు. 1100 ఉచితం	5/16" విలువ రు. 1100 ఉచితం	7/16" విలువ రు. 1200 ఉచితం	7/16" విలువ రు. 1200 ఉచితం

ప్రత్యేక గమనిక :— మీకు బహుమతి అక్కర్లేనియెడల (స్టిచ్చింగ్ మెషిన్ ప్రింటింగ్ మెషిన్ ధరమీద 20% డిస్కౌంటు యివ్వబడును.
మెస్సర్సు హిందూస్థాన్ మెషిన్ క్రాఫ్ట్,
159/160, మూర్ స్ట్రీట్, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను
పత్రికలు అమ్మకమునకు ఏజెంట్లు కావలెను. మంచి రాబడి. ప్రైజులు ఆకర్షణం. శాంపిల్సు ఉచితం. షర్టింగులు, మాటింగులు, కాలములు. Luxmi Fabrics, Ludhiana.

పరీక్షలు
"Account Test (Andhra Pradesh) Questions / Answers & Summaries are avilable for Subordinate Officers. Parts: I, II Executive Officers, P.W.D & Zilla Parishad Tests. Apply: Account Test Institute, Madras-8."

ఏజెంట్లు కావలెను
ఉంగ్ ఫినిష్ చేయబడిన కాశ్మీరీటూత్ అమ్ముటకు ఏజెంట్లు కావలెను. మంచిరాబడి. ప్రైజులు అధికం. ఉచిత శాంపిల్సుకు వ్రాయండి. Kashmir Beauty House, P. B. 89, Jullundur-4.

వ్యాపారము
అంబట్రాన్ బెంగుళూరు, బెనారస్ చీరలు విక్రయించి వెలకు రు. 700/— సంపాదించండి. ఉచిత క్యాటలాగుకు, రు. 100/— విలువగల 5 చీరల శాంపిల్ పెట్టి వ్రాయండి. Sadhna Saree Mills, (APT) Ajmeri Gate, Delh—6

ప్రకటన
విజయవాడ 1టవున్ హైద్రాబాద్ రోడ్డులో రథమువద్దగల పక్కనుండుటలో నాకు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తముంటోయున్న 275 చ.గ. స్థలములో నిర్మించిన వెంకటి ఇల్లు 20-11-66తేదీలోగా విక్రయింపబడును. వివరములకు ప్రతిరోజు ఉ.8నుండి10వరకు జేతాభట్టసాంబయ్యనుడోర్ నెం.11-62 B దగ్గర సంప్రదించండి—సూర్యప్రకాశ్ రాటి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశువుల వేలం నోటీసు

బనవాసి ప్రభుత్వ పశువుల ఫారమునకు చెందిన 10 పశువులు అనగా 4ముర్రా జాతి పడ్డలు, 3ముర్రాజాతిదూడలు, 1 ఒంగోలు ఆవు, 1 ఒంగోలు పడ్డదూడ, 1 హోల్స్టీన్ కారు ఎద్దు మరియు 34 బళ్లారి జాతి గొర్రెలు 10—11—66వ తేదీ గురువారం 11 గంటలనుండి ఫారం ఆవరణలో బహిరంగముగా వేలం వేయబడును.

వేలంలో పాల్గొనదలచినవారు ముందుగా 100రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవలయును. ధరావత్తు తొక్కము వేలంలో గెలుపొందిన వారికి వేలం చివరలో వాపసు చేయబడును. గెలుపొందినవారు సీల్పు టాక్సుతో సహా పశువుల విలువ చెల్లించి పశువులను వెంటనే తీసికొని పోవలయును. ఇతర వివరములు, వేలం షరతులు ఫారం ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును. ఫారం ఆదోని యమ్మిగనూరు రోడ్డు ప్రక్కన ఆదోనినుండి 13 మైళ్ళ దూరములో వున్నది.

వి. వెంకటేశ్వరరావు,
సూపరింటెండెంటు,
ప్రభుత్వ పశువుల ఫారం పోస్టు,
(వయా) యమ్మిగనూరు.
ఆదవాని తాలూకా, కర్నూలు జిల్లా

గుంటూరులో దహనకాండ
(1వ పేజీ తరువాయి)

మియ్యబడిచారు. రాజకీయాల పేరుతో ప్రజలతో చెలగాటమాడుతున్నందుకు గర్హించారు. 31వ తేదీన పోలీసులను అభ్యర్థ శక్తి కట్టడి చేసిందా అనిపిస్తోందని శ్రీ శర్మ పేర్కొన్నారు. ఈ సంఘటనలపై బహిరంగంగా న్యాయవిచారణ జరగాలని ఆయన సూచించారు.

శాసనసభ్యుడు శ్రీ కనపర్తి నాగయ్య మాట్లాడుతూ, అక్టోబరు 31వ తేదీన జరిగిన సంఘటనకు విచారం వ్యక్తపరిచారు. సభ్యుల బాధ్యతారహితంగా మాట్లాడటం మంచికాదని శ్రీ నాగయ్య అన్నారు. మునిసిపల్ సొత్తు ఏ ఒక్క పార్టీది కాదని, అధికారపక్షం దేశభక్తిని గుత్తంచేసుకోలేదని ఆయన విమర్శించారు. అవాంఛనీయమైన సంఘటనల జరగాలని ఎవరూ అనుకోరని అన్నారు. వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలోకి కార్డులు పోవడంవల్ల ఆందోళన ఏర్పడింది ఏమిటని శ్రీ నాగయ్య ప్రశ్నించారు. బహిరంగ విచారణ జరగాలని ఆయన కోరారు. తామెంతో పోర్పు వహించామని, 31, 1 తేదీలలో కాంగ్రెసు, జనసంఘం పొత్తు పెట్టుకుని వ్యవహరించాయని, అవాంఛనీయమైన సంఘటనలు జరుగుతాయనే తాము బంద్‌ను హర్తాల్‌గా మార్చామని శ్రీ నాగయ్య చెప్పారు. నిందలు వేయడంవల్ల లాభంలేదని ఆయన అన్నారు.

శ్రీ అబ్బూరి వెంకటయ్య మాట్లాడుతూ, పోలీసుశాఖ అసమర్థత, నిర్లక్ష్యం ఆలోచనకాని కారణమని ఆరోపించారు. బహిరంగ విచారణ పెడితే 50 వేలమంది సాక్ష్యం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీ వెంకటయ్య తెలియజేశారు.

అధ్యక్షుడు శ్రీ అంకమ్మనాయుడు మాట్లాడుతూ, పురపాలక సంఘ కార్యాలయం దగ్ధం కావటం చూచి తాను నిశ్చేష్టుడనయ్యానని అన్నారు.

శ్రీయుతులు జొన్నలగడ్డ జోషి, కె. వెంకటేశ్వరరెడ్డి, అడపా చినవెంకటస్వామి ప్రభృతులు ప్రసంగించారు.

పురపాలక సంఘం ప్రస్తుత అవసరాలకు, నిత్యావసర భర్తుంకుగానూ రు. 3 లక్షలు మంజూరుచేశారు. కార్యాలయం భవనాలు, సామగ్రి మొదలైనవి దహనమై నందున సంభవించిన నష్టానికి రు. 10 లక్షలు గాంటు ఇవ్వవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానం చేశారు. ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం సమర్పించడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు.

—:o:—

ఆందోళన కొనసాగింపు
రాజమండ్రిలో అఖిలపక్ష సంఘం నిర్ణయం

రాజమండ్రి, నవంబరు 6 : ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరపడంద్వారా ఉక్కు కర్మాగారం ఆందోళనను శాంతియుతంగా కొనసాగించాలని అఖిలపక్ష కార్యాచరణ సంఘం డాక్టర్ ఎ.బి. నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై నిర్ణయించింది. కేంద్రం వైఖరికి నిరసనగా ఈ ఏడాది దీపావళి పండుగ జరుపు కోరాదని నిశ్చయించారు.

నెల్లూరు న్యాయవాదుల నిరశనదీక్ష

నెల్లూరు, నవంబరు 6: విశాఖలో ఉక్కు కర్మాగారం వెంకట్లపాలెంలోనే కోరుతూ స్థానిక న్యాయవాదులు 8 మంది 3 వ తేదీ నాడు నిరాహారదీక్ష పూనినారు. వారి పేర్లు ఇవి శ్రీయుతులు యస్. పి. ఆర్. విఠల్ రావు, పి. కె. సుబ్రహ్మణ్యం యస్, మోహనరామిరెడ్డి, కె. నారాయణరావు, జే. లక్ష్మీనారాయణ, టి. వెంకటరత్నం, కె. వి. రమణయ్యగార్లు. నెల్లూరు న్యాయవాదులు సమావేశమై ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలో పెట్టవలసిందిగా తీర్మానించారు. (స్వ. వి)

ఇటలీలో పెనుతుఫాను
44 మంది దుర్మరణం : ప్రాచీన కళాఖండాలకు నష్టం

రోమ్, నవంబరు 6 : ఇటలీలో నిన్న సంభవించిన పెనుతుఫాన వల్ల కలిగిన వరదల మూలకంగా మరణించినవారిలో 44 మంది మృతదేహాలను ఇంతవరకు బురదనీటినుంచి వెలికితీశారు. ఫ్లోరెన్స్‌లోని ఉఫిజీ మ్యూజియంలోగల పురాతనమైన కళాఖండాలు, వాటి పోటోల సకళ్ళు వరద పాలయ్యాయి.

స్థానికులు హెలికాప్టరుల సహాయంతో వరదకు గురి అయినవారిని రక్షిస్తున్నారు.

—:o:—

శ్రీలంకకు 1000 పాడి గేదెలు
భారత్ చే బహూకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 6 : భారతదేశం కొలంబో పథకంక్రింద సింహళానికి 1000 పాడి గేదెలను బహూకరించనుంది. వీటిలో సగం గేదెలు ముర్రా జాతికి 250 మూర్రా జాతికి, 250 మెహసానా జాతికి చెందినవి. వీటిని పంజాబ్, గుజరాత్‌ల నుంచి నవుకలలో పంపిస్తారు.

'ఎన్నికల తర్వాత అవసరమైతే ఇతర పార్టీలతో పొత్తు'
సింగపూర్‌లో జనసంఘ్ నిర్ణయం

వారాణసీ, నవంబర్ 5—వచ్చే సార్వత్రిక ఎన్నికల తర్వాత మంత్రివర్గం ఏర్పాటువిషయంలో ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో పొత్తు కలుపుకునేటందుకు ఇక్కడ సమావేశమైన సర్వసభ్య మండలి నిర్ణయించింది. హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌ల మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలోని అన్ని స్థానాలకు జనసంఘం పోటీ చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

రాజస్థాన్, ఒరిస్సా, గుజరాత్ రాష్ట్రాలలో స్వతంత్ర పార్టీతో పొత్తు కలియాలని ఈ సమావేశంలో అనుకున్నట్లు తెలుస్తోంది. ఇతర రాష్ట్రాలలో అక్కడి అవసరాలను, బలాబలాలను బట్టి ఇతర పార్టీలతో జన సంఘం పొత్తు కుదుర్చుకోగలదట. కాని కమ్యూనిస్టు పార్టీ ఉభయ వర్గాలతోను ఈ పార్టీ ఎలాంటి పొత్తు లేదు ఒడంబడిక కుదుర్చుకొనరాదని నిర్ణయించుకున్నది.

జన సంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ ప్రజలు చివరికి ఈ దేశంలో ప్రజాస్వామ్య పక్షాలకు జనసంఘం నాయకత్వం వహించి జాతీయ వ్యతిరేక శక్తులతో పోరాడటాన్ని చూస్తారని పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

జనసంఘంతో స్వతంత్ర పార్టీ ఎన్నికల పొత్తు
పార్లమెంటరీ బోర్డు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 6 : గుజరాత్, రాజస్థాన్, ఒరిస్సాలలో జనసంఘంతోను, గుజరాత్‌లో రిపబ్లికన్‌పార్టీతోను కుదుర్చుకున్న ఎన్నికల సర్దుబాట్లను స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు నిన్న ఆమోదించింది.

బోర్డు సమావేశానికి శ్రీ ఎన్.జి. రంగా అధ్యక్షతవహించారు. సమావేశం విశేషాలను శ్రీ మసానీ విలేఖరులకు తెలియజేస్తూ, ఒరిస్సాలో జన కాంగ్రెసుతో ఎన్నికల పొత్తు కోసం జరిపిన మంతనాలు విఫలమైనవన్నారు. రెండు కమ్యూనిస్టుపార్టీలు మినహా అన్ని ప్రతిపక్షాలతోను పొత్తుకు తమ పార్టీ ప్రయత్నించగలదని ఆయన చెప్పారు.

స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు నిన్న లోక్‌సభకు మరి 19 నామినేషన్లను ఖరారు చేసింది.

శ్రీ రాజగోపాలాచారి వ్యక్తంచేసిన అభిప్రాయాన్నిబట్టి ఎన్నికలకు పోటీ చేయరాదని శ్రీ మసానీ నిర్ణయించుకున్నారు.



రైల్వేల భద్రతకు సంబంధించిన ఉన్నతస్థాయి సంఘం కేంద్ర సహాయమంత్రి డా. రామ్ సుభాగ్‌సింగ్ అధ్యక్షతను అక్టోబరు 31 న న్యూఢిల్లీలో సమావేశమైనది.

పాలకొండలో నిరాహారదీక్ష
మునిసిఫ్ కోరుకోసం స్థానికుల ఆందోళన

పాలకొండ, నవంబరు 5 : రాజాంలో మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టులను వెంకట్లపాలెం ఉత్తర్వును రద్దుచేసి పాలకొండలో ఆకోర్టు ఏర్పాటుచేయాలని కోరుతూ శ్రీ వామిసెట్టి వెంకటస్వామినాయుడుదిన్ని ఉదయం తాలూకా కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.

అంతకుముందు శ్రీ నాయుడు 50 మంది సత్యాగ్రహులతోను ర్యాలీ మంది ప్రజలతోను వూరేగింపు జరిపారు. తాలూకాఫీసువద్ద ఫికెటింగ్ జరిగింది. విద్యార్థులుకూడా సమ్మెచేశారు. పట్టణంలో రెండవ రోజూగా విద్యకూడా హర్తాల్ జరిగింది. పాలకొండలో మునిసిఫ్ కోర్టు స్థాపనకు గురించి స్పష్టంగా ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రికి కార్యాచరణ సంఘం విజ్ఞప్తిచేసింది.

—:o:—

యుద్ధ ప్రాతిపదికపై సహకారయు కార్యక్రమాలు
బీహారులో క్షామ పరిస్థితి నెదుర్కొనేందుకు సకల చర్యలు: ప్రధాని హామీ

డాల్టన్‌గంజి, నవంబర్ 6 :

బీహారులో యీ సంవత్సరం ఏర్పడివున్న అత్యంత తీవ్రక్షామ పరిస్థితిని యుద్ధప్రాతిపదికపై ప్రభుత్వం ఎదుర్కొంటుందనీ, అవసరమైతే మిగిలిన యితర కార్యక్రమాలన్నీ రద్దుచేయబడగలవనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు

ఇప్పుడు దేశం మొత్తం బీహారులోని క్షామ పరిస్థితి గురించే ఆలోచిస్తున్నదనీ, క్షామ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకొనబడగలవనీ విమానాశ్రయంలో గుమి కూడిన వేలాది పలమూ జిల్లా ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని పేర్కొన్నారు.

ప్రస్తుత క్లిష్ట స్థితిని ఎదుర్కొనేందుకు డబ్బు కావాలి. ఆహార ధాన్యాలు కావాలి. తీవ్ర వ్యాధులు వ్యాపించకుండా గూడా జాగ్రత్త పడాలి అని ఆమె అన్నారు.

ప్రజల జీవన్మరణ సమస్య అయిన ఈ క్షామ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని వర్గాల సహకారం అవసరం. ఒరిస్సా మహారాష్ట్రలో సంభవించిన క్షామ పరిస్థితిని గూడ పరస్పర సహకారం వల్లనే ఎదుర్కొన గలిగామని ప్రధాని పేర్కొన్నారు.

డాల్టన్ గంజకు ప్రధాని ఉదయం 10.40 గంటలకు విమానంలో వచ్చినప్పుడు ఆమెకు బీహారు గ్రామ పంచాయతీ మంత్రి శ్రీ ఎస్. కె. బాగే తదితరులు స్వాగతం అందించారు.

ఆ తరువాత ప్రధాని డాల్టన్‌గంజ హరిహార్ గంజ రోడ్డు మీద ప్రయాణం చేస్తూ క్షామ పీడిత ప్రాంతాలను పరిశీలించారు. గారి అనే చోట ప్రధాని తమ కారునుండి కిందికి దిగి పొలాలలోకి వెళ్లి వ్యవసాయ కార్మికుల కొరకు అమలు జరుపుతున్న పథకాలను పరిశీలించారు.

ఆ గ్రామంలోనే ఒక గుడిసెలోకి ప్రధాని వెళ్లి కార్మికుని భార్యతో మాట్లాడారు. తమ ఇంట్లో జొన్నలు తప్ప ఇంకే ధాన్యం లేదనీ, తమ కుంటుబాన్ని పోషించటం కోసరం మొగవారు కష్టపడి పని చేస్తున్నారనీ ఆ స్త్రీ ప్రధానికి తెలియజేసింది. అట్లాగే టక్ చేరా గ్రామంలో కూడా ప్రధాని కొందరు కార్మికుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు విచారించారు.

తమ మార్గంలో పంటలు లేక ఎండిపోయిన పొలాలను ప్రధాని చూశారు.

డాల్టన్ గంజ తిరిగి వచ్చి అతిథి భవనంలో ప్రధాని ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు.

మనుషులకే గాక పశువులకు గూడ అవసరమైన మంచినీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొనాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ జైపాల్ సింగ్ ప్రధానిని కోరారు.

క్షామాన్ని ఎదుర్కొనేందుకు తీవ్ర కృషి అవసరం

పాట్నా, నవంబర్ 6: బీహారులో క్షామ పరిస్థితి చాల ఘోరంగా వున్నదనీ, దానిని ఎదుర్కొనేందుకు తీవ్ర కృషి అవసరమనీ నిన్న రాత్రి పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రధాని ఇందిరా గాంధి పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ క్షామ పరిస్థితినలన రాష్ట్రంలో వచ్చే ఎన్నికలు సాధ్యమవుతవని తెలియజేశారు.

నెలకు నాలుగు లక్షల టన్నుల ధాన్యం కావాలి, 98 కోట్ల రూపాయల సహాయం కావాలని బీహార్ కోరిన కోర్కెను ప్రస్తావించి అడిగినంత సహాయం చేయటానికి వీలుపడని పోయినప్పటికీ, కేంద్రం వీలయినంత సహాయం చేయగలదని ప్రధాని హామీ ఇచ్చారు.

బీహారులో చట్టబద్ధమైన రేషనింగ్ అమలు జరుపుతూనే అని ఒక విలేఖరి ప్రశ్నించగా, ప్రస్తుత పరిస్థితిలో రేషనింగ్ అమలు జరిపే ప్రశ్నలేదని అన్నారు. అయితే ఆహార ధాన్యం సరకు పంపిణీ అవసరమని క్షామ ప్రాంతాలలో సహాయకార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని పేర్కొన్నారు.

చిన్న పిల్లలకు ఆహారం సరఫరా చేసే విషయంలో బీహారు ప్రభుత్వం ఒక పథకం అమలు జరుపుతున్నదని గూడ ప్రధాని పేర్కొన్నారు.

కొంతమంది రెడ్‌క్రాస్ అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నేడు పాట్నా రానున్నారని శ్రీమతి గాంధి తెలియజేశారు. క్షామ పీడిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమం గురించి కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి రాష్ట్ర అధికారులతో చర్చలు జరుపగలరట.

బీహారు రాష్ట్రంలో ఆకలి చావులు వున్నవా అని అడిగిన ప్రశ్నకు ప్రధాని సమాధానం చెబుతూ అటువంటిదేమీలేదని రాష్ట్ర ప్రభుత్వం తమతో చెప్పినట్లు తెలియజేశారు. క్షామ పరిస్థితిని ఎదుర్కొనేందుకు మంత్రివర్గ శాఖలకు మార్పుచేసే ప్రసక్తి కూడ లేదని ఆమె చెప్పారు.

ముఖ్యమంత్రితో సుదీర్ఘ చర్చ

రాష్ట్రంలో ఏర్పడివున్న క్షామపరిస్థితిపై ప్రధాని ఇందిరాగాంధి నిన్న ముఖ్యమంత్రి శ్రీ సాహేతో సుదీర్ఘ చర్చలు జరిపారు. సహాయ కార్యక్రమాలను సమర్థంగా అమలు జరిపేందుకు పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేయటం అతి ముఖ్యమని ప్రధాని నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీకి తిరుగుప్రయాణం

పాట్నా, నవంబర్ 6 : బీహారులో క్షామ పరిస్థితిని పరిశీలించిన అనంతరం ప్రధాని ఇందిరాగాంధి నేడు ఢిల్లీకి విమానంలో బయలుదేరారు. విమానాశ్రయంలో ఆమెకు గవర్నర్ శ్రీ అయ్యంగార్, ముఖ్యమంత్రి సాహే వీడ్కోలు చెప్పారు.

అంతకు ముందు ఆమె రాజ భవన్‌లో ముఖ్యమంత్రితో రహస్య సమాలోచనలు జరిపారు.

అభివృద్ధి ప్రణాళికల పనితీరు పునఃపరిశీలన
హనుమంతయ్య సూచన

న్యూఢిల్లీ, నవంబరు 5 : మనం సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ఒక సారి పరిశీలించి జరిగినదేమో లేదోనని పరిశీలించుకొనే పద్ధతి అవసరమని, పరిపాలనా సంస్కరణం సంఘం సభ్యుడు శ్రీ హనుమంతయ్య (ఎం.పి.) నేడు సూచించారు.

ఒక్కొక్క అభివృద్ధి ప్రణాళిక పూర్తి అయినతర్వాత ఆడిటింగ్, ఖర్చు సరిచూడటం జరగాలని పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీహనుమంతయ్య పేర్కొన్నారు.

కెనడాలో "ఇన్‌స్పెక్టర్ జనరల్" అనే వ్యవస్థ ఉన్నదనీ, దానిలో ఒక ఇంజనీర్, ఒక ఆడిటర్, ఒక పౌర అధికారి సభ్యులుగా ఉంటారనీ, ఆ సంస్థ ఆయా ప్రాజెక్టులు లక్ష్యంమేరకు నిర్మించబడినవో, లేదో పరిశీలిస్తుందని శ్రీ హనుమంతయ్య వివరించారు.

ఆ పద్ధతిని భారత్‌లోకూడా ప్రవేశపెట్టాలని పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారుసు చేస్తుందా అని ప్రశ్నించగా ఆయన మౌనంగా జవాబు చెప్పలేదు.

ఎన్నికలకుముందుగా తమ సంఘం మరొక నివేదికను సమర్పించబోదని ఆయన పేర్కొన్నారు.

బట్వాడా ఉద్యోగుల సమ్మె విరమణ

బొంబాయి, నవంబరు 6 : ఐదురోజులుగా సమ్మె చేస్తున్న 2 వేలమంది బట్వాడా ఏజంట్ ఉద్యోగులు, సోమవారంనుంచి సమ్మె విరమించడానికి అంగీకరించారు. యజమానులతో వీరికి ఒక ఒప్పందం కుదిరింది.

** ఆదివారం **

మాతనవ్యవహారాలకు : నవంబరు 7 సోమవారం—మధ్యాహ్నం గం. 12 44 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. 8 మంగళవారం—తిథిమంచిది. సాయంత్రం గం. 6—4 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు : నవంబరు 7— సోమవారం— మధ్యాహ్నం గం. 12—44 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. రాత్రి గం. 7—56 వరకు నక్షత్రం సామాన్యం (ధ్యాంక్ష యోగం మంచిదికాదు.) తరువాత మంచిదికాదు. (ధ్వజయోగం మంచిది.) 8 మంగళవారం— తిథిమంచిది. సాయంత్రం గం. 6 4 వరకు నక్షత్రం మంచిదికాదు. (ధూమ్రయోగం మంచిదికాదు.) తరువాత సామాన్యం (ధాత్రీయోగం మంచిది.)

(వర్జ్య యమునము, దురుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : నవంబరు 7 ఈ సంవత్సరం అన్నివిధాలా ప్రోత్సాహ కరంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో యింతవరకు కేవలం ఆశయాలుగా ఉన్న వ్యవహారాలు యిప్పుడు కార్యరూపాన్ని ధరిస్తాయి. సంవత్సరం మధ్యలో ఆదాయం పెరుగుతుంది. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో ఉన్నత స్థానం లభించగలసూచనలు ఉన్నాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులకు కొంచెం శ్రమమీద క్లాసు రావచ్చును.

7_11_1966 సోమవారం
(శక సం. 1888 కార్తీకమాసం 16)

మేషం

వ్యాపారంలో మీఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. అవసరానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. విలాస వస్తువులు కొంటారు. అశ్వినీ నక్షత్ర జాతకులకు మాత్రంబాగా ఉండదు.

వృషభం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలుచేస్తారు. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. సాహసముతో గూడిన వ్యవహారాలు కొంతవరకు లాభించగలవు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాల్లో శ్రమ అధికంగా ఉంటుంది. వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి. కుటుంబ వ్యవహారాలు ఇదివరకటి కంటే బాగా ఉంటాయి. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం

వృత్తివ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. ఆరోగ్యం బాగాఉంటుంది. నూతనవిషయాలను తెల్సుకొంటారు. మఘానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగావ్యవహరించడం అవసరం.

కన్య

అన్నివ్యవహారాల్లోను అనుకోని వ్యయ ప్రయాసలకు గురి కావలసి వస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నష్టం వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగు తుంది. హస్తా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించగలవు. సాహసముతో కూడిన వ్యవహారాలుకూడా లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీకీర్తి రాణిస్తుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. స్వాతీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వలన కార్యభారం పెరుగు తుంది. రావలసిన డబ్బుమీద ఆదారపడి యితరులకు వాగ్దానం చేయడం తగదు. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగాఉంటుంది.

ధనుస్సు

నిన్నటి కంటే యీదినం బాగాఉంటుంది. అధికారులవలన జరుగ వలసిన వ్యవహారాల్లో అనుక

గుండెజబ్బుకలవారికి విశ్రాంతి మంచిదికాదు

రోజుకు నాలుగుమైళ్ల నడక మంచిదని అమెరికా నిపుణుని సలహా

న్యూఢిల్లీ, నవంబరు 5: గుండెజబ్బుతో బాధపడుతున్నవారు విశ్రాంతి తీసుకోవటానికి మారుగా హుషారైన జీవితాన్ని గడపాలని అంతర్జాతీయ కార్డియాలజీ సంస్థ అధ్యక్షుడు డా. పాల్. డి. వైట్ నేడు పేర్కొన్నారు.

"గుండె జబ్బుతో ఎలా జీవించాలి అన్న అంశంపై ఆయన ప్రసంగిస్తూ పనిపాటల వలన గుండెజబ్బు ఎప్పుడూ రాదని డా. వైట్ అన్నారు. డాక్టర్ వైట్ 11 సంవత్సరాలు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు వైద్య సంబంధాలుగా పని చేశారు.

చదక లగ్గించగలరు కాబట్టి కారులో ప్రయాణం చేయటాన్ని గుండె జబ్బుకలవారు విరమించుకొనాలని ఆయన అన్నారు.

(ప్రతిరోజు సాయంత్రం గుండెజబ్బు కలవారు 4 మైళ్లు అయినా నడవాలి. సైకిల్ మీద వెళ్ళటం కూడా మంచిదే అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ వ్యాధిగ సంస్థ ఏర్పాటు చేసిన యీ సదస్సుకు దేశ వ్యవహారాలమంత్రి శ్రీ నందా అధ్యక్షతవహించారు.

ఆనవలసిన గుండె జబ్బు నయమవుతుందా అని ప్రశ్నించగా ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

పరిమితిని మించకపోతే సారాయివంటి పదార్థాలు గుండెజబ్బుకలవారికి హాని చేయవని, పుగాకుకంటే సారాయివంటి పదార్థాలు తక్కువ హానికరమని డా. వైట్ పేర్కొన్నారు.

నెయ్యి వాడకపోతే కాయగూరలతో చేసిన పదార్థాలు గుండెజబ్బు కలవారికి మేలు చేకూరుస్తాయని ఆయన అన్నారు.

నేడిచ్చట జరిగిన అంతర్జాతీయ ప్రసంగ హ్యారయకోశ శాస్త్ర మహాసభలో పాల్గొన్న నిపుణులు అంతర్జాతీయ హ్యారయకోశసంస్థ వీర్యాలుకు ప్రపంచవ్యాప్తంగా లభించిన సహకారానికి కృతజ్ఞత తెలిపారు.

—o:o—

చక్కెర రాగుమతులు

7 కోట్ల విదేశీమారకం ఆర్జన

న్యూఢిల్లీ, నవంబర్ 1: రూపాయివిలువ తగ్గింపు అనంతరం గత అక్టోబరు 24వ తేదీ నుండి యిప్పటి వరకు 1.73 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి అయినట్లు కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఎగుమతుల వలన 7.2 కోట్ల రూపాయల విదేశీమారకం అభించినదనీ, 9 కోట్ల రూపాయల సబ్సిడీ యివ్వబడిందనీ ఆయన తెలియజేశారు.

వంటధారపై కంట్రోలు తొలగింపు విషయంలో యింకా ఎటువంటి నిర్ణయం గైకొనలేదని ఆయన అన్నారు.

ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల నిరాహార దీక్ష

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 5: యూనివర్శిటీ స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించేందుకు, యూనివర్శిటీకి చట్టంలో తగు సవరణలను సిఫార్సు చేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంఘాన్ని నియమించాలని కోరుతూ, జంటనగరాలలోని వివిధ కళాశాల విద్యార్థి యూనియన్లకు చెందిన నలుగురు విద్యార్థులు, ఉస్మానియా యూనివర్శిటీ ఎదుటనే లాఠీ స్కాలెటి ఎదురుగా నేటి ఉదయం నుండి 48 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

వీరు శ్రీయుతులు, క్రిస్టియన్ మెహరా (సైన్సుకాలేజి విద్యార్థిసంఘం ప్రధాన కార్యదర్శి), ఎ. కె. జయప్రకాశ్ (నిజాం కాలేజి యూనియన్ సంయుక్త కార్యదర్శి), వి. టి. భాయిస్(సైఫాబాద్‌కాలేజి స్టూడెంట్స్ యూనియన్ సంయుక్త కార్యదర్శి), ఎస్. మహేందర్‌సింగ్ (బద్రుకా కాలేజి స్టూడెంట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి)

సికింద్రాబాద్ ఆర్ట్స్, సైన్సు కళాశాల విద్యార్థులనుమొన్న పోలీసులు తీవ్రంగా కొట్టి వేసినందుకు నిరసనగా కాలేజి స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ చలపతిరావు, మరొక విద్యార్థి కాలేజి ఎదుటనే నేడు 48 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఉస్మానియా యూనివర్శిటీ రిజిస్ట్రార్ శ్రీ ఎస్. బి. దేశపాండేను గృహనిర్బంధం నుండి విద్యార్థులు విముక్తి చేశారు.

డాక్టర్ పి. ఎస్. రావు వైస్—ఛాన్సలర్ పదవీబాధ్యతలు స్వీకరించారని సుప్రీంకోర్టు నుండి నిన్న ఉత్తర్వు వెలువడినందున విద్యార్థులు సైన్యం తీసుకున్నారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధంపై భారత్ దృఢవైఖరి

పాకిస్తాన్‌తో గల తగాదాలు కారణమని పశ్చిమరాజ్యాల భావన

న్యూయార్క్, నవంబర్ 5: అణ్వస్త్రవ్యాప్తి నిరోధంపై భారత్ గట్టి వైఖరిని అవలంబిస్తున్నదని, పాకిస్తాన్‌తో భారత్‌కుగల తగాదాలు ఇందుకు కారణమని 1వ తేదీన ఇక్కడి ఎత్రికా ప్రతినిధులతో పేర్కొనడం జరిగింది.

సమితి రాజకీయ సంఘంలో మొన్న శ్రీ వి. సి. త్రివేది ప్రసంగాన్ని న్యూయార్క్ టైమ్స్ ప్రచురించింది. పాకిస్తాన్‌తో భారత్‌కు గల తగాదాల కారణంగా అణ్వస్త్ర వ్యాప్తిని అరికట్టాలన్న ఒప్పంద విషయంపై భారత్ దృఢ వైఖరిని అవలంబిస్తున్నదని కొన్ని పశ్చిమ రాజ్యాలు భావిస్తున్నాయని ఆ పత్రిక పేర్కొన్నది. పాకిస్తాన్‌కు పెకింగ్ వారి అణ్వస్త్ర కవచం ఉందని భారత్ ఆందోళన చెందడం కూడా ఇందుకు కారణమై ఉంటుందని పేర్కొనబడి.

పశ్చిమ రాజ్యాల నిపుణులకు ఈ వైఖరిని పత్రిక అంటగట్టినా ఇది భారతను వైఖరి అని రష్యా ప్రతినిధులు పేర్కొంటున్నారు. భారత దేశానికి అణ్వస్త్రాలు తయారు చేసే అవకాశాన్ని ఇవ్వడంవల్ల భారత్, పాకిస్తాన్‌ల మధ్య పరిస్థితి పూర్తిగా అస్థవ్యస్తం కాగలదని కూడా వారు విశ్వసిస్తున్నారు.

ఇది అమెరికనులకు సంతృప్తిని కలిగించినా బ్రిటిష్‌వారదం ఆ ప్రాంతంలోని ఇతర రాజ్యాలపాలి అంత సంతృప్తిని కలుగజేయలేదు. చైనా అణ్వస్త్ర సామర్థ్యాన్ని పెంచుకొంటూ భద్రతను ముప్పు కలిగిస్తున్న దృష్ట్యా భారత్ అణ్వస్త్ర వ్యాప్తిని వాంచినా వారు కోరుతుండడమేఇందుకు కారణం.

—o:o—

కృష్ణాజిల్లా వెటరినరి అసోసియేషన్

విజయవాడ, అక్టోబర్ 30: కృష్ణా జిల్లా వెటరినరి అసోసియేషన్‌కు శ్రీయుతులు డా. పి. రంగారెడ్డి (అధ్యక్షులు), డా. బి. వి. సీతారామారావు (కార్యదర్శి), డా. కె. నారాయణరావు (కోశాధికారి) గా ఎన్నికైనారు.

శ్రీయుతులు డా. ఎస్. ఎస్. కృష్ణమూర్తి, డా. సి. హనుమంతరావు, డా. ఎస్. ఎస్. రామారావు, డా. వి. జన్మంతరావు, డా. ఎస్. వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

ఆరికి స్థోపంతుపై కాంగ్రెస్ టిక్కెట్లు

గుంటూరుజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల విమర్శ

తెనాలి, అక్టోబరు 30: తెనాలి పాటిపాటులోని జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో నిన్న శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను గుంటూరు జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సభ జరిగినది. రాబోవు ఎన్నికలను దృష్టిలో నుంచుకొని పలువురు సభలో మాట్లాడిరి. శ్రీ అవులు సుబ్బారెడ్డి ఈ క్రింది తీర్మానములను సభలో ప్రవేశపెట్టిరి. తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

కాంగ్రెసేతర పార్టీలు తమ తమ అభ్యర్థుల నిర్ణయించుటలో ఆర్థిక స్తోమతకు ప్రధానముగా నెంచక వారివారి పార్టీ క్రమశిక్షణ, సేవలకు ముఖ్యముగా గుర్తించి అభ్యర్థులుగా నిర్ణయించి పార్టీ సమిష్టి కృషిద్వారా అభ్యర్థులు గెలుచుటకు కృషి చేయుచుండగా కాంగ్రెసు మాత్రము తమ అభ్యర్థులను నిర్ణయించుటకు ఒక ఆర్థిక స్తోమతుని మాత్రమే ప్రధానముగా ఎంచుచున్నదని దీనివలన అవినీతి, అవకాశవాదము, ఆశ్రిత పక్షపాతము, పెట్టుబడిదారీ మనస్తత్వము, పెరుగుటకు దోహదముగనున్నదని సామాన్య ప్రజానీకము భావించి విమర్శించుచున్నారు. కాబట్టి సోషలిస్టు పట్ల సమాజ నిర్మాణమునకు తమ శక్తి యుక్తులను ధారబోయు అభ్యర్థులను నిర్ణయించి ప్రజానీకపు అండదండలను, మన్ననలను అందుకోవలసినదిగా యీ సభ వారు కాంగ్రెసు పెద్దలకు మనవి చేస్తున్నారు.

గుంటూరు జిల్లాలో గల 24 ఎసెంబ్లీ నియోజక వర్గములందుండి 3 లోక్‌సభ నియోజకవర్గములనుండి కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయుటకు మరియు 160 మంది దరఖాస్తులు చేసుకొని యుండగా దేశ సేవయే పరమావధిగనెంచి స్వాతంత్ర్య సమరమునలో పాల్గొని జైళ్లకేగి అనేక కష్ట నష్టములకు గురియైన స్వాతంత్ర్య సమరయోధులు 12 మంది మాత్రమే 9 నియోజకవర్గములలో పోటీ చేయగోరుతూ దరఖాస్తులు చేసికొనియుండిరి.

కనీసము వారు దరఖాస్తు చేసుకొనియున్న లోనున్నదిమందికైనా అభ్యర్థిత్వాలు యివ్వాలని సభవారు రాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్షులకు ముఖ్యమంత్రికి రాష్ట్ర ఎన్నికల సంఘ సభ్యులకు కాంగ్రెసు అధ్యక్షులకు, కేంద్ర ఎన్నికల సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేయుచూ యీ విషయమై రాష్ట్ర కేంద్ర పెద్దలకు ఎన్నికల సంఘ సభ్యులకు వచ్చచెప్పుటకు రాయబారసంఘమును హైదరాబాదు, ఢిల్లీలకు పంపుటకు తీర్మానించారు. ఈ రాయబారవర్గానికి కన్వీనర్‌గా శ్రీ పమపులేటి కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు.

—o:o—

వైశాఖక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

జయప్రదంగా ముగింపు

శ్రీశైలం, అక్టోబర్ 30: శ్రీశైల మహాక్షేత్రంలో శ్రీ భ్రమరాంబా దేవికి అర్చనలు, నవరాత్రి ఉత్సవాలు మొన్న 23వ పూర్ణాహుతితో ముగిసినవి. శ్రీ చల్లా వెంకటేశ్వరశాస్త్రి, శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్య శాస్త్రిగార్లు ఈ ఉత్సవాలను పర్యవేక్షించారు. వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాలకు హాజరయ్యారు.

శ్రీశైలం క్షేత్రం ధర్మ కర్తల సంఘం అధ్యక్షులు శ్రీ పైడి లక్ష్మయ్య, సభ్యులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి, జీర్ణోద్ధరణ సంఘం సభ్యులు శ్రీ వేదాల రామానుజ స్వామి గార్లు మహాక్షేత్రంలో వివిధ కార్యక్రమాల అమలు పరిశీలించారు.

శ్రీశైలంలో బస్సు స్టాండును ఏర్పాటు చేయడానికి, సహకార ఫలహార, భోజన శాలను ఏర్పరుచడానికి తగిన స్థలాలను వారు తనిఖీ చేశారు. యాత్రికుల వసతి గృహాల నిర్మాణం మరుగుకూడా సాగుతోంది.

ఆగమ శాస్త్ర పండితులు శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యశాస్త్రి సలహామేరకు ఉపన్యాసశాలను, ప్రార్థనా మందిరమును నిర్మించుటకు ఆలయ ప్రాకారములో అనువైన ప్రదేశము పరిశీలించారు.

పై పనుల నిర్వహించుటకు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ వీలంరాజు వెంకట నరసింహారావు, ఇంజనీరు శ్రీ సోమశేఖర శాస్త్రి గార్లకు తగు సూచనలిచ్చారు.

24వ తేదీ జరుగ వలసి ఉన్న ధర్మ కర్తల సంఘం సమావేశం కోరంలేక జరుగలేదు. (స్వ. వి)

—o:o—

కృష్ణాజిల్లా సెకండరీ పాఠశాల విద్యార్థుల ఆటల పోటీలు

గుడివాడ, అక్టోబర్ 26: కృష్ణా జిల్లా సెకండరీ స్కూళ్ల క్రీడా సంఘం ఆటల పోటీలు బాలికలకు డిసెంబరు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు, ఉపాధ్యాయులకు, బాలురకు జనవరి 19వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరుపబడును. కాన పాఠశాలల నుండి ఎంట్రీస్ ప్రిబ్రవరి నెలలో 15వ తేదీ వరకు, ఎంట్రీ ఫీజులు డిసెంబర్ 15వ తేదీ వరకు అందజేయవలసిందిగా కృష్ణా జిల్లా సెకండరీ స్కూలు క్రీడా సంఘం (గుడివాడ) కార్యదర్శి శ్రీ ఆర్. డి. ప్రసాదరావు తెలుపుతున్నారు.

రాష్ట్ర వార్తలు

ప్రజాస్వామ్యంలో చట్టాల అమలు

మంత్రి నరసింహారావు వివరణ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, నవంబర్ 1: ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు బాధ్యతగలవారు విజ్ఞత గలవారు అయినందున చట్టాన్ని బందోబస్తుగా అమలు పరచటమే అవసరం ఉండరాదని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న శుక్రవారం చెప్పారు.

"ప్రజాస్వామ్యంలో చట్టాలు" అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. ఆంధ్ర జాతీయవాదుల్స్ మేనేజర్ ఆర్. వి. రావు అధ్యక్షత వహించారు. నెల్లూరు ప్రజా సాహితీ సంఘం వారు ఈ గోష్ఠిని ఏర్పాటు చేశారు.

కాళేశ్వరం దేవాలయ పునర్నిర్మాణ ఉపసంఘం

పరకాల, నవంబర్ 1: కాళేశ్వరం దేవాలయం పునర్నిర్మాణానికి జిల్లా అధికార, అనధికారులతో కూడి ఏడుగురు సభ్యులకల ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి రాష్ట్ర మంత్రి నరసింహారావు అధ్యక్షత వహించారు.

జి. ఎస్. మాధవరావు, బి. హెచ్. చంద్రమౌళీశ్వరరావు, రాయని వ్యాత్యంజయురిగం ఎల్వాడి లక్ష్మణరెడ్డి, జిల్లా కలెక్టర్, రామానుజాచారి (అధ్యక్షులు) జిల్లా ధర్మ సంస్థల అధికారి (సమావేశ కర్త)పై సంఘంలో సభ్యులుగా ఉంటారు.

అమలాపురంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

అమలాపురం, అక్టోబరు 29: ఐక్యరాజ్య సమితి దినోత్సవం నిన్న స్థానిక జిల్లాపరిషత్ హైస్కూలులో హైస్కూలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగింది.

ప్రధాన అతిథి, ఆర్. డి. వో. శ్రీ ఎ. సత్యనారాయణమూర్తికి తదితరులకు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సచ్చిదానందరావు స్వాగతం చెప్పారు.

అనంతరం జరిగిన బహిరంగసభకు ఆర్. డి. ఒ. శ్రీ సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎమ్. అయ్యపరాజు ప్రార్థన చేశారు.

ఈ అణుశక్తియుగంలో సమితి ఆవశ్యకత ఇనుమడించిందని తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.

శ్రీ ద్విభాష్యం వెంకటరావు తెలుగుపద్యాలు పఠించారు.

సమితి కార్యక్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాలుకూడ భాగంగా వుండటం మనుచితంగా వుంటుందని శ్రీ సచ్చిదానందరావు పేర్కొన్నారు.

శ్రీయుతులు జి. వి. సుబ్బారావు, బి. వై. సోమయాజులు, టి. సుబ్బారావు (బి.డి.ఒ.) నానాజాతిసమితి ఎందుకు విఫలమైనదీ వివరించి, సమితి అవతరణ మొదలుకొని ఇప్పటి వరకు సమితి నిర్వహించిన పాత్రను తమ ప్రసంగాలలో విపులీకరించారు.

శ్రీ బి. వై. సోమయాజులు వందన సమర్పణతో సభ ముగిసినది.

రేపల్లెలో నూతన ప్రార్థన మందిరం

రేపల్లె, అక్టోబర్ 29: ఆంధ్ర ఇవాంజలిక్ లూథరన్ చర్చి వారి బాలికోన్నత పాఠశాల ఆవరణలో అమెరికన్ మిషన్ వారి ద్రవ్య సహాయముతో నిర్మింపబడిన రు. 80,000లు విలువ గల ప్రార్థనా మందిరమును డాక్టర్ జె. యస్. నియోడయఫర్ (కార్యదర్శి, ప్రపంచ మిషన్ సమితి) ప్రారంభోత్సవం చేశారు.

రెవరెండు శ్రీ డి. రత్నం, ఉపాధ్యక్షులు, ఆంధ్ర, ఇవాంజలిక్ లూథరన్ చర్చి, "నియోడయఫర్ హాలు" పేరిట ప్రవేశ జరిపారు. సభకు డాక్టరు సి. జమ్మయ్యమన్ అధ్యక్షత వహించి, హాలులోని లైట్లను, పానులను "స్విచ్" వేశారు.

శ్రీ ఇ. ఇ. వేబర్మ అధ్యక్షులు, ఆంధ్ర ఇవాంజలిక్ సెకండరీ ఎడ్యుకేషన్, తుంబుంగా కాంక్షలను తెలిపి, శుభాకాంక్షలను పంపినవారు.

రెవరెండు శ్రీ బి. సామియేలు పాఠశాల చరిత్రను వివరించారు. కుమారి రెబెకా జోసెస్, కంప్యాండెంటు, అయోవా బాలికోన్నత పాఠశాల తమ నివేదికను సమర్పించారు. ప్రత్యేక అతిథులుగా కుమారి యస్. జె. గాట్సు, మేనేజ ఇంగ్లీషు సీడియం స్కూలు, గుంటూరు. తాలూకాలోని పాస్టరులు సమావేశములో పాల్గొన్నారు.

కరస్పాండెంటు. వందన సమర్పణతో సమావేశము ముగిసింది. (స్వ. వి)

సూర్యాపేట కార్మిక వర్గాల నిరాహారదీక్ష యత్నం

సూర్యాపేట, అక్టోబర్ 24: గాంధి పేటలో స్థానిక ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం సమావేశమై పరిశ్రమ ధర్మ లగ్గించాలని సబ్‌జడ్జి వారాలు, జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేయాలని తీర్మానించారు. రేపటి నుండి ఆలుగు ఒకరుని వర్షంలో నవంబర్ 5వ స్థానిక తహసీలుదారు కార్యాలయం ముందు శ్రీ కటారి రామలు, కృష్ణారెడ్డి (సూర్యాపేట తాలూకా లేబర్ యూనియన్ అధ్యక్షులు) నిరాహార దీక్ష పూనుటకు నిశ్చయించారు.

పోతులగెడ్డ వంతెనకు ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, నవంబరు 3: పాలకొండ మండలంలోని అల్లువరం సంతాయితో గల పోతుల గెడ్డ వంతెనకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములు నాయుడు గత నెల 27వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

40 వేల రూపాయల వ్యయమైన ఈ వంతెనను నిర్మించడంలో గ్రామ ముఖులు శ్రీ సత్యనారాయణ నాయుడు, అయిన పోలరుడు సరువారరావు గార్లు చేసిన కృషిని శ్రీ శ్రీరాములు నాయుడు ప్రశంసించారు.

పాలకొండ సమితి అధ్యక్షుడు శ్రీ పి. విశ్వనాథనాయుడు స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్ సభ్యుడు శ్రీ ఎండుగ సత్యనారాయణ మాట్లాడుతూ ఎమితి సంవత్సరంక్రితం కొట్టుకొని పోయిన వంకలి వంతెనను పునర్నిర్మించడంకు ప్రభుత్వాన్ని విన్నవించారు. శ్రీయుతులు టి. వి. శివరావు, జె. వి. సుబ్బారావు, పండిత బాబ్జ నాయుడు బాబు పరాంకుశం ప్రభృతులు కూడా ప్రసంగించారు.

మునిసిఫ్ కోర్టును పాలకొండలోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడానికి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

జిల్లా పరిషత్ సభ్యురాలు శ్రీమతి వాడ్నల పల్లి సత్యవతమ్మను వణుకూరు నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించవలసిందిగా కోరుటూ వణుకూరు కాపన సభా నియోజక వర్గంలోని 43 మంది సర్పంచులు ఒక మెమొరాండాన్ని ప్రధాన మంత్రికి, ప్రదేశ్, కేంద్ర ఎన్నికల సంఘాలకు పంపించారు. (స్వ. వి)

ఓవర్ టైమ్ పనికి నిరాకరణ

బందరు 3, 4 తరగతుల తపాలా ఉద్యోగుల నిర్ణయం

బందరు, అక్టోబరు 30: "ఓవర్‌టైం పని చేసిన కాలానికి బిల్లు సకాలంలో మంజూరు చేయక, మొత్తాల్లో కోతలు పెట్టటం జరుగుతున్నందుకు నిరసనగా తపాలా ఉద్యోగుల (3 వ శ్రేణి) సంఘం ఓవరుటైం పని చేయరాదని నేడిక్కడ జరిగిన అసాధారణ సమావేశంలో తీర్మానించారు."

జూలై నెల బిల్లులు ఈ నెల 25 తేదీలోగా మంజూరు చేయాలని లోగడనే పోస్టుమాస్టరుజనరల్, డివిజనల్ సూపరింటెండెంటులకు తెలియచేసినా ఫలితం కలగనందున తామీ ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి వచ్చినదని ఈ సంఘ ప్రతినిధి చెప్పారు.

ఈ శాఖలో 4 వ తరగతి సిబ్బంది కూడా ఓవరుటైం పని చేయు నిరాకరిస్తూ ఉన్నతాధికారులకు తంతిద్వారా తెలియజేశారు. (స్వ. వి.)

ఒంగోలులో మహిళామండలి సమావేశం

ఒంగోలు, అక్టోబరు 29: స్థానిక ఎ. బి. ఎమ్. హైస్కూలులో ఈనెల 19 వ తేదీన మహిళామండలి సమావేశమునకు శ్రీమతి శ్యామల వెంకటరత్నం ప్రారంభోత్సవంచేశారు.

సమావేశమునకు శ్రీమతి వి. శ్రీనివాసరావు అధ్యక్షతవహించారు.

కార్యదర్శి శ్రీమతి ఎస్. సరోజినీదేవి నివేదిక చదివారు. ఉపాధ్యక్షులు కుమారి డొరాతీకానీ దేశంలో మహిళాసంఘాలు ఏర్పాటుకావటం అవసరమని పేర్కొన్నారు.

వివిధ ఆటల పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి శ్యామల వెంకటరత్నం బహుమతులను పంచిపెట్టారు.

డాక్టర్ శ్రీమతి లిల్లీసుందరం వందన సమర్పణ చేశారు.

అక్టోబరు 19 వ తేదీన స్థానిక అయ్యప్ప చెట్టి సత్రంలో పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు తాలూకా సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్‌బంద్‌ను సమర్థిస్తూ, పత్రికల ప్రసంగాలు చేశారు.

అఖిలభారత సమాఖ్య హైదరాబాద్‌లో నెల్లడించిన 21 కోర్కెలను పునరుద్ఘాటిస్తూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు.

యలమంచిలి రేవులో దాసం స్వాధీనం

నరసాపురం, అక్టోబరు 30: యలమంచిలి చేపలరేవు తూర్పు గోదావరి జిల్లా రాజోలు నైపుకు దొంగతనంగా రవాణా చేస్తున్న 36 బస్తాల ధాన్యాన్ని దొడ్డిపట్ల స్పెషల్ డిప్యూటీ తహసీలుదారు శ్రీ కె. వెంకటస్వామి, రెవెన్యూ యస్‌పెక్టరు శ్రీ పి. ఎస్. వి. సోమయాజులు గార్లు పట్టుకున్నారు. ధాన్యాన్ని గ్రామ ముఖ్యులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

శ్రీ దివి రంగనాథాచార్యులు

తెనాలి, అక్టోబర్ 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సహకార యూనియన్‌కు చాలా కాలంగా డైరెక్టరుగా ఉంటూ గత 5 సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్ర అర్బన్ కాంగ్రెసు జనరల్ సెక్రటరీగా పని చేయుచున్న శ్రీ దివి రంగనాథాచార్యులు గారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లిక్విడేటింగ్ బోర్డు సభ్యులుగా నియమించారు. వీరు యీ పదవిలో 1968 డిసెంబరు 5వ తేదీ వరకు ఉంటారు. (స్వ. వి)

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 45

Applications are invited for undermentioned posts. Age as on 1.1.66 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of 3 years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 × 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 5th December 1966 (19th December 1966 for applicants from abroad). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 8, 15 and 16 permanent. Posts at S. No. 13 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 1, 3, 5, 6, 7, 11, 17 and 19 to 25 temporary but likely to be made permanent. Posts at S. Nos. 9 and 14 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2, 10, 12, 18, 26 and 27 temporary but likely to continue.

One post at S. No. 3, three posts at S. No. 9, one post each at S. Nos. 10 and 11, two posts each at S. Nos. 17 and 19, one post at S. No. 20 and posts at S. Nos. 16 and 17 reserved for Scheduled Castes candidates. One post each at S. Nos. 9, 10, and 19, and posts at S. Nos. 1 and 2 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 8 reserved for Scheduled Tribes candidate failing which for Scheduled Castes candidate. Post at S. No. 18 reserved for Scheduled Tribes/Scheduled Castes candidate. If no such suitable candidates are available, all these posts are to be treated as unreserved.

1. ONE MECHANICAL SUPERINTENDENT IN THE PARADEEP PORT, MINISTRY OF TRANSPORT & AVIATION. Pay Rs. 1100—50—1400. Age 45 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) First class BOT or MOT Engineers Certificate preferably combined certificate. (iii) Experience in running Marine Engineering Workshop, Ship-repairs and maintenance and operation of dredging crafts, tugs, etc.

2. ONE SENIOR RESEARCH OFFICER (MECHANICAL ENGG.), INDUSTRY AND MINERALS DIVISION OF THE PLANNING COMMISSION. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) At least a second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About five years' experience in planning and development of mechanical engineering industries in the Government or private manufacturing industry. *OR* About five years' experience in preparation of projects, tenders and sales of heavy mechanical engineering equipment.

3. TWO ASSISTANT TECHNICAL ENGINEER OFFICERS (RADIOLOGY), ARMED FORCES MEDICAL STORES DEPGT, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Electrical Engineering from a recognised university or institution or equivalent, *either* (a) with Electronics as one of the subjects *or* (b) with practical experience in Electronics equipment. (ii) About two years' practical experience in the repair and servicing department of a recognised firm dealing with electro-medical, high frequency electro-cardiograph, etc.

4. FOUR PROBATIONERS FOR TRAINING FOR DIPLOMA COURSE (1967-69) IN FORESTRY AT THE INDIAN FOREST COLLEGE, DEHRA DUN, FOR SUBSEQUENT APPOINTMENT AS DIVISIONAL FOREST OFFICER, FOREST DEPARTMENT, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 400—45—760 after successful completion of training. During training (i) Stipend @ Rs. 175 p.m. (ii) Actual travelling allowances and tuition fees. Age between 19 and 24 years on 1.4.67. Upper age limit relaxable up to 29 years for Scheduled Castes & Scheduled Tribes candidates. 29 years for trained Rangers in Government service and 34 years for Scheduled Castes/Scheduled Tribes candidates of this category. Qualifications essential: At least second class degree in Natural Sciences, Mathematics, Statistics, Geology, Mechanical Engineering, Civil or Chemical Engineering, Agriculture or Economics of a recognised university or equivalent. Graduate in Pure Mathematics, Statistics or Economics must have had Biology, Physics or Chemistry as a subject in Higher Secondary/Matriculation or equivalent examination.

5. TWO SENIOR SCIENTIFIC OFFICERS, GRADE II, VEHICLES RESEARCH & DEVELOPMENT ESTABLISHMENT, AHMEDNAGAR, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in development or production in an engineering establishment.

6. ONE JUNIOR SCIENTIFIC OEFICER, DEFENCE FOOD RESEARCH LABORATORY, MYSORE, MINISTRY OF DEFENCE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: Second class Master's degree in Industrial Chemistry of a recognised university or equivalent qualification.

7. ONE JUNIOR SCIENTIFIC OFFICER, DEFENCE FOOD RESEARCH LABORATORY, MYSORE, MINISTRY OF DEFENCE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: Second class Master's degree in Chemistry of a recognised university or equivalent.

8. ONE ASSISTANT DIRECTOR (CHEMICAL), NATIONAL TEST HOUSE, CALCUTTA, D.G.S. & D. Pay Rs. 400—40—800—50—950. Age 40 years and below. Qualifications essential (i) Master's or equivalent Honours' degree in Chemistry (Pure or Applied)/Industrial Chemistry or Chemical Technology of a recognised university or a degree or equivalent diploma in Chemical Engineering of a recognised *university/institute.* (ii) About five years' practical experience in industry or laboratories dealing with analyses and investigations of paints, enamels, lacquers, varnishes, etc.

9. SEVENTEEN CIVILIAN ASSISTANT SECURITY OFFICERS FOR DEFENCE ESTABLISHMENTS, MINISTRY OF DEFENCE. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Relaxable for Govt. servants, ex-Military and Police Officers Qualifications essential (i) Degree of a recognised *university.*

రాష్ట్రంలో పెక్కుచోట్ల ఆందోళన సాగింపు

పలుచోట్ల ప్రదర్శనలు నిరాహారదీక్షలు

నిరవధికంగా సమ్మె చేయడానికి ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులసంఘం నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 5:

అయిదవ ఉక్కు కర్మాగారం సమస్యపై నిన్న లోక్‌సభలో ప్రధానమంత్రి, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి చేసిన ప్రకటనవల్ల ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలలోను, తీవ్రమైన నిరాశ, నిస్పృహలకు లోనైనట్లు నేడక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి

ఇంతకుపూర్వమంటి నిరాహారదీక్షలు జరుపుతున్న విద్యార్థులలాగు తమ దీక్షను కొనసాగించగలమని ప్రకటనలు చేశారు. కార్మిక విద్యార్థులు వంటివారిగా నిరాహారదీక్షలు ప్రారంభించినట్లు సమాచారం చేరింది.

పలు ప్రాంతాలలో విద్యార్థులు ఉద్యమానికు గైలు పోవడ్డ లందోళన చర్యలలో పాల్గొంటున్నట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్తలు వచ్చాయి.

జమ్మల మడుగులో లాఠీఛార్జి

కడపజిల్లా జమ్మలమడుగులో పెద్దఎత్తున ఆందోళనకారులమంటజనసమూహం, నిన్న పోలీసులపై రాళ్లు రువ్వగా ఇర్దరు పోలీసులు గాయపడ్డారు. అల్లర్లనిరోధించడానికి పోలీసులు జనసమూహంపై లాఠీఛార్జీ జరిపారు.

కాకినాడలో విద్యార్థుల ఆందోళన

లోక్‌సభలో నిన్న పొద్దుపోయేంత్రం ప్రధాన మంత్రి, ఉక్కు శాఖ మంత్రుల ప్రకటన విన్నవెంటనే కాకినాడలోని ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు ఆందోళన చర్యలు తీవ్రం ప్రారంభించారు.

కాలేజికి సమీపంలో ఉన్న ఒక బస్సుకు నిప్పుపెట్టడానికి విద్యార్థులు ప్రయత్నించారు.

రోడ్లపై కార్లు తిరగనివ్వలేదు. కాకినాడలో పరిస్థితి తిరిగి ఉద్రిక్తమవుతున్నట్లు సమాచారం చేరింది.

నిరవధిక నిరాహారదీక్ష సాగిస్తున్న పి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి దీక్ష నేడు అయిదవ రోజులో ప్రవేశించింది.

ఆంధ్రయూనివర్శిటీ విద్యార్థిసంఘం ప్రకటన

అయిదవ ఉక్కు కర్మాగారం సమస్యపై నిన్న లోక్‌సభలో వెలువడిన ప్రకటనను పురస్కరించుకుని, సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థుల సంఘ కార్యవర్గం తీర్మానించింది.

అయిదవ ఉక్కు కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించేది కేంద్రప్రభుత్వం ప్రకటించేవరకూ సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని కార్యవర్గం లోగడే తీర్మానించింది.

నేటి ఉదయం జరిగిన కార్యవర్గ సమావేశంలో మూడుగంటలపాటు చర్చలు సాగాయి.

యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్, యూనియన్ గౌరవాధ్యక్షుడు అయిన డాక్టర్ ఆర్. రామనాథం ఈ సమావేశానికి హాజరైనారు. నిరవధికంగా సమ్మె కొనసాగించాలన్న తీర్మానానికి అనుకూలంగా 27 మంది, వోటు చేశారు.

మునిసిపల్ స్టేడియంవద్ద జరిగిన బహిరంగ సభకు అయిదవేలమంది హాజరైనారు. ఈ సభలో శ్రీ తన్నేటి విశ్వనాథం ప్రసంగించారు.

శ్రీ అమ్మరరావు ఎంటికు నిరాహారదీక్ష విరమించాలని పలువురు, శ్రీ విశ్వనాథం ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంలో పరిస్థితి సంతృప్తికరంగా లేదని వార్తలు వస్తున్నాయి.

సీలేరులోకూడా ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నట్లు సమాచారం చేరింది.

తణుకులో

తణుకులో విద్యార్థులు 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటన ఆంధ్రులను వెన్నుపోటు పొడిచినదని ఇక్కడ అన్ని వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

అధికారప్రకటన వెలువడకుండా శ్రీ అమ్మరరావు నిరాహారదీక్ష విరమించడం ఆశయాన్ని భగ్నం చేసిందని విద్యార్థులు భావిస్తున్నారు.

ఆశయం నిస్పృహచేరకు నిరాహారదీక్ష కొనసాగించడమే కనుక కర్మాగారమనుకూడా విద్యార్థులు నిర్ణయించుకున్నారు. స్థానిక విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ లనంటగజేంద్రం, శ్రీ వెంకటి సత్యనారాయణ, శ్రీ కలిదింది సత్యనారాయణరాజు, శ్రీకృష్ణారావు, శ్రీ ఎ. భాస్కరరావులు తాలూకా ఆఫీసుముందు నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

పట్టణంలోని ఒన్ని విద్యాసంస్థలు, శ్రీ సమాజం ఇంకా మూతలుపడే ఉన్నవి. రామనిరాహారదీక్ష కొనసాగించడానికే నిర్ణయించుకున్నామని విద్యార్థులపై ప్రోజెస్‌ద్వారా ప్రకటించిన సమయంలో పోలీసులన్ని పైప్రోజెస్ స్వాధీనపరచుకున్నారు.

భువనగిరి రైల్వే స్టేషన్‌పై దాడి

నల్గొండజిల్లా భువనగిరిలో నిన్నటి హర్తాలైనా, పెట్రోలు బంకులన్నవి నేడు ప్రదర్శకుల రాళ్ళు, విసిరారు. విద్యార్థులు స్థానిక ఆల్.డి.ఒకను కలుసుకుని మిమిలాడం నుంచిచెలరేగారు. మరికొందరు బయటనున్నవారు రైల్వేస్టేషన్‌పై దాడిచేసి, రైల్వే అస్తులకు నష్టం కలిగించారు. మరికొంతమంది త్రోవనపోయున్న బస్సులపైన రాళ్లు విసిరారు.

ఎల్డిఆందోళన సంఘటన జరుగకుండా పోలీసులు నిరోధించారు. ఈ సంఘటనలవల్ల రైల్వేకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిన దన్నారు.

విజయవాడ డివిజన్‌లో రైళ్ల రాకపోకలు

హైదరాబాదు, నవంబరు 5 : దక్షిణ మధ్యరైల్వే మండలంలోని విజయవాడ డివిజన్‌లో నేడు రైళ్ల రాకపోకలు పరిమితంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. విజయవాడ—బల్లార్షా, కాజీపేట—బల్లార్షా సెక్షన్‌లలో కొన్ని రైళ్లను మాత్రం నడుపుతున్నారు.

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మాత్రం మధ్యాహ్నం పూర్తయింతో రాయనపాడు, వాడి, సికింద్రాబాద్‌ల మీదుగా కాజీపేట చేరుతుంది.

విజయవాడ డివిజన్‌లోని పెద్ద స్టేషన్లలో గతించిపోయిన ప్రయాణికులనెక్కువగా తరలించడం ప్రారంభించారు.

అక్టోబర్ 29 వ తేదీన అనకాపల్లి వద్ద నిలిపివేయబడిన మద్రాసు—పూరీ మెయిల్ యాభైగంటల మధ్యాహ్నం పూరీకు బయలుదేరింది అక్టోబర్ 30నుంచి సాలుర్లకోటలో నుండిపోయిన మద్రాస్—పూరీ జనతా ఎక్స్‌ప్రెస్, మద్రాస్—పూరీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, రెంటిని కలిపి, యీ మధ్యాహ్నం పూరీకు పంపారు. అక్టోబర్ 28 నుండి రుపిలో ఉన్న హైదరాబాదు—పూరీ ఎక్స్‌ప్రెస్‌లోని ప్రయాణికులను కూడా పై ఎక్స్‌ప్రెస్ రైలులో ఎక్కించారని దక్షిణమధ్య రైల్వే నేడు జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

డోర్నకల్ పాసింజర్ విజయవాడకు రాక

విజయవాడ, నవంబరు 5: విజయవాడకు ప్రయాణికులతో నేడు డోర్నకల్‌నుంచి ఒక పాసింజర్‌రైలు చేరింది, పూరీ—మద్రాసు మెయిలు తెల్లవారగట్ల 5 గంటల ప్రాంతానికి చేరనున్నదని అనుకొంటున్నారు. ఈ మెయిలు విశాఖపట్నంనుంచి బయలుదేరినట్లు తెలిసింది.

—:o:—

'రైల్వేలకు రోజుకు రు. 50లక్షలు నష్టం'

ఆంధ్రలో ఆందోళన ఫలితమని కేంద్రమంత్రి ప్రకటన

కలకత్తా, నవంబరు 5: ఆంధ్రప్రదేశ్‌లో అలజడి ప్రారంభమైనప్పటినుంచి రైల్వేలకు రోజుకు 50 లక్షల రూపాయల చొప్పున నష్టం వస్తున్నదని రైల్వేల సహాయమంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ సింగ్ గౌహతినుండి ఢిల్లీకి తిరిగి వెడుతూ, ఇక్కడ కొంతసేపు ఆగిన సందర్భంలో ... పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, రైల్వేమంత్రిత్వశాఖ,రైల్వేఉద్యోగుల వివిధ రాష్ట్రాలలో అల్లర్లు, విధ్వంసాలు జరుగుతున్నందున భద్రత లేకుండ పున్న దన్నారు.

ఈ సందర్భంగా అయన పశ్చిమబెంగాల్, ఆంధ్ర, మద్రాసు, తదితర రాష్ట్రాలలోని సంఘటనలను ఉదహరించారు. ఈ సంఘటనలవల్ల రైల్వేలకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిన దన్నారు.

అవసరాలనుబట్టి కనీస వేతనాలు

రాష్ట్రోద్యోగుల సంఘసమాఖ్య సూచన: కరువుభత్యంపై జాతీయ సూత్రానికి విజ్ఞప్తి

తిరుపతి, నవంబర్ 5:

అవసర ప్రాతిపదికపై కనీసవేతనాలను నిర్ణయించి, దాని ఆధారంగా వేతనస్కేల్స్‌ను రూపొందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అఖిలభారత సమాఖ్య నేడు తీర్మానించింది

నేటి మూడు రోజులుగా జరుగుతున్న యీ సమాఖ్య వార్షికోత్సవాలు నేడు ముగిసాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు ఉభయం కలవుభళ్ళుగానే సంబంధించి జాతీయ సిద్ధాంతాన్ని రూపొందించాలని, ఈ విధానాన్ని రూపొందించేవరకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం ఇవ్వాలని కూడా యీ సమావేశం కోరింది.

ఉద్యోగుల సంఘం కార్యకర్తలను ఏవిధంగాను హింసించరాదని, బర్తరఫ్ చేసిన, లేదా సస్పెండ్‌నుంచి పంపివేసినవారిని తిరి ఉద్యోగాలలో చేర్చుకోవాలని కూడా కోరారు.

ఉపాధ్యాయుల జీతాలకు, ఉద్యోగ నిబంధనలకు సంబంధించి కొఠారి కమిషన్‌సిఫార్సులను ఆమోదించి, వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు.

అదు తీర్మానాలను తక్షణమేగాని, వచ్చే నెల 5 వ తేదీలోగాని ఆమోదించాలని కూడా కోరారు.

వచ్చే సంవత్సరానికి సమాఖ్య అధ్యక్షుడుగా అరవిందఘోష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. శ్రీరాములు ఎన్నికయ్యారు.

—:o:—

రాజస్థాన్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

ముఖ్యమంత్రికి అధికారం

జైపూర్, నవంబరు 5 : వచ్చే ఎన్నికలలో రాజస్థాన్ నుంచి లోక్‌సభకు, శాసనసభకు పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను తయారుచేసే అధికారాన్ని ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు యిస్తూ, ప్రదేశ్ ఎన్నికల సంఘం నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

శ్రీ సుఖాడియా తయారుచేసే జాబితాను ప్రదేశ్ ఎన్నికల సంఘం ఆమోదించిన జాబితాగా పరిగణిస్తారు.

ఈ జాబితాను నేరుగా కేంద్ర ఎన్నికల సంఘాన్ని పంపడానికి కూడా శ్రీ సుఖాడియాకు ప్రదేశ్ ఎన్నికల సంఘం అధికారాన్ని ఇచ్చింది.

మసానీ పోటీ చేయరట

న్యూఢిల్లీ : వచ్చే ఎన్నికలలో లోక్‌సభకు పోటీ చేయడానికి స్వతంత్రపార్టీ యింతవరకు 90 మంది అభ్యర్థులను ఖరారు చేసింది.

ఈ పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం అనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ఆర్ మసానీ పత్రికల వారితో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికలలో తాను పోటీ చేయడం లేదని చెప్పారు.

శ్రీ మసానీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకోట నియోజకవర్గం నుంచి రాజ్యసభలో స్వతంత్రపార్టీ వర్గం నాయకుడు శ్రీ దివ్యాభాయ్ పటేల్ పోటీ చేస్తారు.

7 న నాగప్రవాస పార్లమెంటు సమావేశం

కోహిమా, నవంబరు 5 : ఈ నెల ఏడవ తేదీన ప్రారంభంకానున్న అత్యవసర సమావేశంలో పాల్గొనడానికి ప్రవాసంలో ఉన్న నాగనిర్వాసిత 'పార్లమెంటు' సభ్యులు ఇక్కడకు ఆలుమైళ్ల దూరంలో ఉన్న ఒక గ్రామానికి చేరుకున్నారు.

ఏడు సమావేశం మూడు లేదా నాలుగు రోజులపాటు జరుగవచ్చు.

ఢిల్లీలో కేంద్రప్రభుత్వం నాయకులతో తమ ప్రతినిధివర్గం జరిపిన చర్చల ఫలితాలను గురించి ఈ సమావేశంలో పరిశీలనచేస్తారట.

ఢిల్లీప్రభుత్వంతో రాజకీయ చర్చలు ఇకపై విరమించుకోవడమా లేదా సంభాషణలు కొనసాగించాలని, ఈ సమావేశం ఏదోఒకటి నిర్ణయించగలదని భావిస్తున్నారు.

తుందని ఆయన అన్నారు.

వెంటనే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రాజీనామా చేయాలని శ్రీ ప్రకాశరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. సత్యనారాయణ, కొత్త సంఘం ఆయితదా ప్రజలు ఆందోళనను కొనసాగించగలరని ఆశించారు.

విద్యార్థి నిరశన దీక్ష

హైదరాబాద్, నవంబరు 5 ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖలో ఉక్కుకర్మాగారం స్థాపన గురించి ప్రధాన మంత్రి అనుకూలమైన ప్రకటన చేయగలరని, తప్పుగా ప్రకటించినందుకు ఆయన వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ శ్రీ బ్రహ్మానందం అనే పారిశ్రామిక శిక్షణా సంస్థ (పుల్టెవల్ల) విద్యార్థి నేటి ఉదయం 48 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు.

నివాసం బయట గేటువద్ద శ్రీ బ్రహ్మానందం చేపట్టిన దీక్ష అరంభం చేశారు.

విద్యార్థులపై పోలీసులు పనిచేస్తుకొనే వైఖరి అవలంబిస్తున్నందుకు, ఆయనను నిరసన వ్యక్తపరిచారు.

37 లక్షల ఎకరాల్లో బీ పంట

66-67 లక్ష్యంపై కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 5: 1966—67 సంవత్సరంలో రాబీ పంట లక్షిత్పత్తి కార్యక్రమాన్ని 37.10 లక్షల ఎకరాలలో కొనసాగించాలని కేంద్ర వ్యవసాయశాఖ నిశ్చయించింది. ఈ కార్యక్రమాన్ని 32.84 లక్షల ఎకరాలలో నిర్వహించాలని ముఖ్యమంత్రులకు సూచించాలని కూడా యీ సమావేశం కోరింది.

రాష్ట్రప్రభుత్వాలలో పంచవర్షం, 1966 ఖరీఫ్ పంటకాలంలో గల లోటును పూడ్చటానికి కేంద్ర మంత్రిత్వశాఖ యీ నిర్ణయం చేసింది.

ఖరీఫ్ పంటకాలంలో మొత్తం 21.5 లక్షల ఎకరాలలో పంటలు వేయాలని నిశ్చయించారు. అయితే 18.18 లక్షల ఎకరాలలో మాత్రమే పంటలు వేయటానికి వీలు కల్గింది. వీటిలో 12.58 లక్షల ఎకరాలలో వరి, 3.42 లక్షల ఎకరాలలో మొక్కజొన్న, 1.16 లక్షల ఎకరాలలో జవార్, 1.02 లక్షల ఎకరాలలో బజ్రా పంటలు వేశారు.

వాతావరణం సరిగా లేకపోవడం అనుకొన్న లక్ష్యంమేరకు పంటలు వేయలేక పోయామని తెలుస్తున్నది.

అల్లాబాద్‌లో విద్యార్థులపై లాఠీఛార్జి

అల్లాబాద్, నవంబర్ 5 : అల్లాబాద్ విశ్వవిద్యాలయంవద్ద హింసాయుత చర్యలకు దిగిన విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టడానికి నేడు పోలీసులు అనేకసార్లు లాఠీఛార్జి జరిపారు.

విద్యార్థులు పోలీసులపై రాళ్లు విసిరి, ఒక విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్‌కు నిప్పంటించారు. ఒకపెట్రోలువ్యానుకుకూడానిప్పంటించారు

వైద్యము

నారసింహ లేహ్యం

మేహము, గవ్వాడ, పిప్పళ్ళువలను పారించి రక్తవృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బీ రు. 4—50, రోజువారీ లేహ్యం—అతిశ్రమము, మలబద్ధమునుపారించి చక్కగా కాలవిరోచనములగును. 15తు. రు.1—75. పి.పి.ఎ. లండ్ కో, పెందేపి, నెల్లూరు జిల్లా.

డాక్టర్ వృత్తి చేయండి!

పరిమితకాలంలో ఇంటిలోపలనే లెస్సన్స్‌ద్వారా హోమియోపతిలో మూడుగొప్ప డిగ్రీలు M.D.H.,M.Sc.,(Homeo Gold Medalist. గుర్తింపబడిన కాలేజిద్వారా పొందిన పేరు, డబ్బు సంపాదించండి. ఉచిత ప్రాస్పెక్టసును వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE P. B. 89. (A.P.) Jullundur City.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50. (1) కొక్కోక శాస్త్రం (2) మంత్రాత్ (2) చుండన పద్యములు (4) 84 ఆసనములు (5) రహస్య ఖాతాలెఖ్ఖలు. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ ఆదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS. (APD-7) Beat No. 13, Aligarh.

ధరలు పెరగలేదు!

బెంగాల్ భారతదేశపు ఉత్తమమైనవి

వాహ్యాం బల్బులు

15, 25, 30, వాట్‌లు తెలుపు . . . . రు. 1—50.

గాస్ నింపబడిన బల్బులు

40 వాట్‌ల కాయిల్డ్ కాయిల్ ... రు. 1—70
60 వాట్‌ల కాయిల్డ్ కాయిల్ ... రు. 1—85
75 వాట్‌ల కాయిల్డ్ కాయిల్ ... రు. 2—18
100 వాట్‌ల కాయిల్డ్ కాయిల్ ... రు. 2—35
150 వాట్‌ల కాయిల్డ్ కాయిల్ ... రు. 4—18
200 వాట్‌ల కాయిల్డ్ కాయిల్ ... రు. 6—00

హన్సా బల్బులు

40 వాట్‌లు ... రు. 1—88
60 వాట్‌లు ... రు. 2—01
100 వాట్‌లు ... రు. 2—62

గమనిక

ధరలు అధికము పెట్టుబడి డ్యూటీ పెరిగిన. కాని అమ్మకములు వల్ల, స్థానిక పన్నులు అదనం.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ సెల్లింగ్ ఏజంట్లు: మెస్సర్స్. జి. ఏ. పరశురాం అండ్ కంపెనీ, లక్డీకపూల్, హైదరాబాద్—4 (ఆం. ప్ర.)

విజయవాడ కుంపు డిస్ట్రిబ్యూటర్లు :— మెస్సర్స్. స్టాండర్డ్ ఎలెక్ట్రిక్ కం., పాత్రికా రోడ్డు, విజయవాడ.

—CHART

ప్రధాని ప్రకటన ఆంధ్ర ప్రజల ఆశాభంగం

రాజధానిలో వివిధ పార్టీలనాయకుల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 5:

రాష్ట్ర సచివాలయం ఎదుటిప్రదేశం అయిదవ ఉక్కుకర్మాగారం విశాఖలో ఏర్పాటుచేయాలని కోరుతూ అనేకులు జరిపే ఉపవాసదీక్షలకు అలవాలం అయింది.

నవంబరు 1న ఉపవాసదీక్ష ఆరంభించిన సర్వేశ్వరయ్య నాయకుడు శ్రీ ప్రత్తి శేషయ్య విశాఖలో ఉక్కు కర్మాగారం నెలకొల్పనదని కేంద్రప్రభుత్వం విస్పష్ట ప్రకటన వెలువడే దాకా తమ నిరశనవ్రతం కొనసాగిస్తామని, ఈ మధ్యాహ్నం ప్రకటించారు.

ఉక్కుకర్మాగారం ఏర్పాటు నాలుగవప్రణాళికలో ప్రారంభమయినా అయిదవ ప్రణాళికలో ప్రారంభం అయినా, ఇబ్బందిలేదు అని శ్రీ శేషయ్య పేర్కొన్నారు. కాబట్టి విశాఖలో ఉక్కుకర్మాగారం నెలకొల్పబడగలదన్న ప్రకటన చేయటం. విన్న లోకసభలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటన అసంతృప్తి కల్గించిందని శ్రీ శేషయ్య అన్నారు.

నిన్నటి లోజన సాంకేతిక విద్య సంస్థలకు చెందిన 14 మంది విద్యార్థులు, పశుపైద్యకళాశాల, వ్యవసాయ కళాశాలకు చెందిన మరో 14 మంది విద్యార్థుల మొదటి జట్టు 72 గంటలు, రెండవ జట్టు 48 గంటలు ఉపవాసదీక్ష ప్రారంభించి కొనసాగిస్తున్నారు.

ప్రధానమంత్రి లోకసభలో చేసిన నిన్నటి ప్రకటన విషయ రాజకీయపార్టీ నాయకులు పలువురు విమర్శను గురి అయింది.

"ఈ ప్రకటన ఆంధ్రప్రజలను మోసం చేయడంలో ఇతరులకు కనిపిస్తే పరుగు పెట్టి" అని వామపక్ష కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి అన్నారు.

మంత్రివర్గ ఉపసంఘం విశాఖలో రేపు ఉక్కు కర్మాగారం స్థాపనకు సానుకూలంగా నిర్ణయించిందని వచ్చిన పత్రికావార్తలు, నిరశనదీక్షకు విరమణ తరువాత మనకు అనుకూలంగా ప్రకటన జరుగగలదని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు కల్గించి లేపాయి అని శ్రీ నాగిరెడ్డి అన్నారు. ఆయన ఇలా అన్నారు :

ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు వెంటనే సమ్మెక్రోధానికి నిలుపుగా రాజీనామాచేయాలి. ఈవ్యాయమైన కోర్కెపై ఆంధ్రప్రజానీకం ఆందోళన కొనసాగించాలని విజ్ఞప్తిచేస్తున్నాను అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు యూనిటీ కమిటీ కార్యదర్శి శ్రీ కె. గోపాలరావు ఈ ప్రకటన మూడున్నర కోట్ల ఆంధ్రులకు విద్యుదాఘాతంగా వచ్చింది అని వర్ణించారు.

రాష్ట్ర శాసనసభ్యుల పార్లమెంటులో ఆంధ్రకువెంచిన సభ్యులు ఈ సమస్యపై రాజీనామా చేయాలని ఆయన కోరారు.

ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ టి. సూర్యనారాయణమూర్తి, విస్పష్టమైన హామీ రాబట్టకుండా దీక్ష విరమించడంకు శ్రీ అమ్మరరావును విమర్శించారు. అటువంటి హామీ వచ్చేదాకా ఉపవాస దీక్ష సాగించాలి అని నిర్ణయించినందుకు ఆయన శ్రీ ప్రత్తి శేషయ్యను అభినందించారు.

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, కర్నూలుజిల్లా, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో, ప్రధాని ప్రకటన రాష్ట్రానికి సంభ్రమాశ్చర్యాలను కల్గించిందన్నారు. ప్రజలు తాము బాగా మోసపోయామని బాధపడటం సహజమేనని పేర్కొన్నారు.

వి.ఎస్.పి.నాయకుడు శ్రీ జజాల విశాలపట్టి శాసనసభ నేతాలపై సమావేశంలో మంత్రి సర్దంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం లేవాలని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌కు అక్రమ నిర్లక్ష్యం కొనసాగిస్తున్నందుకు కేంద్రప్రభుత్వమును మితవాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి.డి. ప్రసాదరావు రీతిగా విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెసు మెజారిటీ చక్రవర్తులు మన కోర్కెలను సమంజస్యంగాచూచేటు, చేయటానికి, ప్రజాందోళనను ముమ్మరం చేయవలసిన అవసరాన్ని ఈ కేంద్రం నిర్లక్ష్యం చాటి చెప్పుతుందని ఆయన అన్నారు.

వెంటనే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రాజీనామా చేయాలని శ్రీ ప్రకాశరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. సత్యనారాయణ, కొత్త సంఘం అయితదా ప్రజలు ఆందోళనను కొనసాగించగలరని ఆశించారు.

'ఇందిరా కాంగ్రెస్' ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 5 : ఇందిరా కాంగ్రెస్ పేరిట కొత్త పార్టీ ఏర్పడనున్నదని ఢిల్లీ వర్గాలు తెలిపాయి.

ఈ పార్టీ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే ఢిల్లీలో పలువురు కాంగ్రెసు నాయకులు సమావేశమయ్యారు.

ఈ పార్టీ ఏర్పాటుకు ఇందిరాగాంధి ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.



మీకే బండి కావాలో అదే ఉంది మాదగ్గర ఫార్గో

(ప్రిమియర్ ఆటో మా కాయిల్స్, బొంబాయి వారికే తయారుచేయబడినది)

ట్రక్‌కు రూ 30,000 లు లేక టివియస్ బాడీతో బస్‌కు రూ 38,000 లు సొమ్ముతో అడ్వాన్సును ఏర్పాటు చేయగలము సులభమాసవారీ వాయిదాల పద్ధతిని తిరిగి యియ్యవచ్చు.

ఫార్గో ఎందుకు ? త్వరగా బట్వాడాలుచేయుట ఆదర్శమైనది. ఎక్కువగా వీటిని కొని వివిధ ప్రాంతాలలో నడపటానికి వీలుగా సరళమైన ధర.

ప్రత్యేకంగా ఫార్గో ఎందుకు? ఈ కారణాలవల్ల : దిట్టమైన చాసిస్, ఫ్రేము రోడ్డు మరియు లోడు షాకులను తట్టుకొని నుంచి పేలోడును ఇవ్వడానికి రాక్‌వెల్ స్టాండర్డ్ టిమ్, కెన్, ఆస్పిలులు. నాలుగు రకాల ఇంజనులో కావలసినవి తీసుకోవచ్చు. వివిధ ఆపరేటింగ్ పరిస్థితులలో సున్నితమైనదానిని తీసుకొనుటకు ఫైవుస్పీడు ట్రాన్స్‌మిషన్‌ను, 330 మిమి(13")ఒక డ్రైప్లేటురకపు క్లచ్ డిస్క్; బారిటాక్కులను తట్టుకొనుటకు ప్రత్యేకముగా డిజైను కావించబడినది. హెవీ డ్యూటీ ప్రొపెల్లర్‌షాఫ్ట్, ఎదుటి స్ప్రింగ్ వెనుక షాకిల్ బ్రాకెట్, మీద పోజిటివ్ స్టాప్.

టివియస్ వాయిదాలపద్ధతిని సొమ్ముసహాయం ఏర్పాటుచేస్తారు.

రూ 30,000 ప్రతిమాసము మీ ఫార్గో మీద వచ్చే లాభాలనుంచి సులభ మాసవారీ వాయిదాలలో చెల్లించవచ్చు. రూ 38,000 లు టివియస్ వారు నిర్మించిన బాడీతో బస్.

ఇంకా వివరాలకు దయతో వీరికి వ్రాయండి :

టివి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధురై-తిరుచినాపల్లి-తిరువళ్ళూరు-పుదుక్కోట్టై-శివగంగై-రామనాథపురం-త్రివేంద్రపురం

పి. యస్. కృష్ణ అయ్యర్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తిరుచూర్ పి.సి. ఆటోమోబైల్స్ లిమిటెడ్, కాలికట్; టి క్వీన్స్ ఆటోమోబైల్స్, క్విలన్; మనోరంజన్ గంగాధరిదాస్, ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి. సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - బెంగళూరు - ఆంధ్రప్రదేశ్

నవ్ లిమిటెడ్. గారపాటిగ్యారేజి 1959, విజయవాడ; శ్రీ వల్లూరిరామ్ కమర్షియల్ సిండికేట్, బాపట్ల మరియు విశాఖపట్టణము; టి. యస్. ఆటోమోబైల్స్ నెల్లూరు; పి. పాలుడు సేల్స్ కం. అనంతపూర్ & కర్నూలు; టి. యస్. రమణాథ రెడ్డి, కడప; శ్రీ వెంకటేశ్వర ఆటోమోబైల్స్, హన్మకొండ, వి. వి. పాలు & కంపెనీ, మంగళూరు మరియు మెర్కారా.

JWT-SF-3738

అయిదిత్ అరెస్టుకు సుకర్ణో అడ్డు

సమూషన్ ఆరోపణ

జకర్తా, నవంబర్ 6—గత ఏడాది తిరుగుబాటు అనంతరం కమ్యూనిస్టు వాయకుడు దీప అయిదిత్‌ను అరెస్టు చేయకుండా విరోధించడానికి అధ్యక్షుడు సుకర్ణో ప్రయత్నించారని ఇండోనీసియా పీపుల్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనరల్ సమూషన్ నిన్న ఆరోపించారు.

జనరల్ సమూషన్ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ అయిదిత్‌ను అరెస్టు చేయాలని జకార్తా సైన్యాధికారి నిశ్చయించారని కాని సుకర్ణో అడ్డుకొన్నారని చెప్పారు.

హాజీ విదేశాంగ మంత్రి సుబాంద్రియో కమ్యూనిస్టుల కుట్రలను గురించి తనకు తెలియజేయలేదని అధ్యక్షుడు సుకర్ణో ఇటీవల సైనిక న్యాయస్థానానికి సమర్పించిన ప్రకటనను జనరల్ సమూషన్ విమర్శిస్తూ, కమ్యూనిస్టుల ప్రమాదాన్ని గురించి సైనిక నాయకులు ఎల్లప్పుడు హెచ్చరిస్తూనే వచ్చారన్నారు.

కేంద్ర ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గత నెల 27 న ఢిల్లీ మ్యూజియంలో రాష్ట్ర భూమి భూగర్భ శాఖల సంయుక్త సమావేశాలు ప్రారంభోత్సవం జరిపారు. ఆయనకు ఎడమప్రక్కన వున్నవారు కేంద్ర కార్మిక, ఉద్యోగ శాఖామంత్రి శ్రీ బగ్గీజ్ కోలం. రెండవవారు కేంద్ర గని, ఇనుపరాళ్ళ ఉక్కు మంత్రి శ్రీ ఎస్. మజూందీ.

చౌరవతీసుకుని కార్మిక వివాదాలను పరిష్కరించండి

అధికారులకు జగీవన్‌రామ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 6: పరిశ్రమలలో సమ్మెల వివారణకై పారిశ్రామిక సంబంధాల సంస్థలు, యజమానులు కార్మికుల మధ్య గల వివాదాలను పరిష్కరించాలని కేంద్రకార్మికమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ పేర్కొన్నారు.

పారిశ్రామిక సంబంధాల అధికారులుగా చేసేవారు ఏ పక్షమైనా పిర్యాదు చేసేదు వేచివుండటం గాక తమంత తామే చొరవ తీసుకోవాలని నిన్న జరిగిన ప్రాంతీయ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రమంత్రి పేర్కొన్నారు.

దేశం యిప్పుడు అతి క్లిష్ట సమయంలో వున్నది. ముడిసరుకులు, పరికరాలు అభ్యంతరకరమైన కొన్నిపరిశ్రమలు మూత పడ్డాయి. వీటివలన పారిశ్రామిక సంబంధాలు చెడిపోయ్యేప్రమాదం వుంది. అటువంటప్పుడు కెడుపర్యాలకు నష్టం లేకుండా మానవతా దృక్పథంతో వివాదాలు పరిష్కరించవేయాలని ఆయన కోరారు.

తిరువేంద్రం ప్రభుత్వ ఉద్యోగుల ఊరేగింపు

తిరువేంద్రం నవంబరు 5: అఖిలభారత రాష్ట్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య కేంద్ర రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు మూడువేలమంది నగరంలోని ముఖ్య వీధుల వెంట నిన్న సాయంత్రం ప్రదర్శన నిర్వహించారు. కేరళ భారీపరిశ్రమల సంఘం, రోడ్డు రవాణాసంస్థ జీతాల బిల్లు ఉద్యోగులు కూడా ప్రభుత్వోద్యోగులతో చేరారు.

ఆనంతర ప్రాంతపరిషత్ వేతన స్వరూపం ఉండాలని కరువుభత్యం పెంపుదల వాకాలని వారు నినాదాలు చేశారు.

పూర్తయింపు అనంతరం బహిరంగసభ జరగింది. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలను సమూహ్య నాయకులు వివరించారు.

—:o:—

కటక్ నవంబర్ 6 : పది మాత్రాలుగల భారత సోవియట్ సాంస్కృతిక అనధికార స్థాయి ఒప్పందం ఒకటి నేడిక్కడ సంతకం చేయబడ్డది. ఇటువంటి దశమాత్ర ఒప్పందం జరగడం ఇదే తొలిసారి అని అంటున్నారు.

అణుధూళి ప్రమాదం

ప్రత్యేక వైద్య శిక్షణ

ఢిల్లీ అణు వైద్యశాస్త్ర సంస్థలో త్రివిధ సైనికోద్యోగులకు ప్రత్యేక కోర్సులు

న్యూఢిల్లీ, నవంబరు 6

మానవుల శరీరంపై అణ్వస్త్ర ధూళి ప్రభావం, ప్రమాదం, అణ్వస్త్రాల ముప్పు మున్నగువాటికి సంబంధించిన ఒక ప్రత్యేకమైన శిక్షణను భారత త్రివిధ సైనికదళాల సీనియర్ ఉద్యోగులకు యిటీవలనే యివ్వబడినట్లు తెలుస్తోంది.

సైనిక దళం, నావిక దళం, విమాన దళం మూడూ కూడా అణ్వాయుధాల ఉనికి, వాటి ప్రభావ ప్రమాదాల ప్రతి చర్యల పట్ల జాగ్రత్తను గుర్తించాయని తెలుస్తోంది.

ఇది ఇట్లా వుంచి వైద్య శాఖ సీనియర్ ఉద్యోగులకు ఢిల్లీలోని అణుశాస్త్ర వైద్య శాస్త్రం దాని అనుబంధ శాస్త్రాలను బోధించి తర్ఫీదు నిచ్చే సంస్థలో ప్రత్యేక శిక్షణ కోర్సులు ఇవ్వబడుతున్నాయి.

రేడియో ధార్మిక ప్రసారం మీద ఒక ఏడాదిపాటు ప్రత్యేక బోధన చేసే శిక్షణ తరగతులను వైద్య విద్యా నిపుణులకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

పై ఇరవై వైద్యశాస్త్ర రంగంలో మాత్రమే. అణ్వస్త్ర ప్రమాద వైకల్యాలకు చికిత్స చేయదగు రీతులకు సంబంధించి పద్ధతులను మాత్రమే అని గాక అణువులను పూపిరి తిత్తులలోనికి ఇతర కాన్సర్ వ్యాధులకు వాడ దగు రీతులలో రేడియో ధార్మిక అయోడిన్ అయిసోటోపులు, ధాతు ధార్మికగల బంగారం మున్నగు ధాతువులను ప్రయోగించి పరిశీలించడం ఈ సంస్థలో జరిగే పని.

—:o:—

ఝాము బాధితులకు కేంద్రం సహాయం

శ్రీమతి ఇందిరాగాంధీ హామీ

వారణాసి, నవంబరు 6 : దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనేందుకు, సాధ్యమయినన్నివిధాల సహకారము అందజేయగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు వారణాసి, మీర్జాపూర్ జిల్లా అధికారులకు హామీయిచ్చారు. వీ

భారత్ ఆర్థిక స్థితి మొత్తంగా పరిశీలన

పారిస్‌లో నేడే పాశ్చాత్యదేశాల సమావేశం

లండన్, నవంబర్ 6 :

భారత ఋణదాతల సంఘం రేపు సోమవారంనాడు, మంగళవారంనాడు పారిస్‌లో సమావేశమవుతోంది. సహాయాన్ని గురించి పూర్తిగా ఆర్థికి సంబంధమైన అంశాల ప్రాతిపదికగానే చర్చించడానికిబదులు, దేశ సమస్యలన్నింటిని గురించి విశాల దృక్పథంతో పరిశీలించాలని భారత్ చేసిన అభ్యర్థనను పాటించవలసిందిగా ఇక్కడి ఋణ సహాయక దేశాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక ఈ విషయమై ఒక సంపాదకీయాన్ని వ్రాస్తూ, ఇంతవరకు వినియోగం కానటువంటి ఈఏడాది ప్రాజెక్టేతరబాయంలో 45,00,00,000 పౌనుల మేరకు సొమ్మును భారత్‌కు సమకూర్చడం అంత కష్టం కాదని, భారత ఇతర దేశాలకు చెల్లించవలసి ఉన్న ఋణంలో మిగిలిన 15,00,00,000 పౌనులను చెల్లించడానికి వీలుకల్పించాలని పేర్కొన్నది. ఆస్తుల సమన్వయ విషయంలో ఎలాంటి మార్గాన్ని అవలంబించినప్పటికీ, అత్యవసరమైన ఆహారపదార్థాల దిగుమతికి ఉద్దేశించిన సహాయంలో సరింతోత (ఇప్పటికీ కొంత జరిగింది) జరుగరాదని పత్రిక సూచించింది.

భారత్‌కు పడ్డిలేకుండా ఋణాలను ఇస్తున్న బ్రిటన్ షరతులకు సమానమైన షరతులపైనే ఇతర ఋణ సహాయక దేశాలు కూడా కనీస అవసరంగా భారత్‌కు సహాయపడవచ్చునని, పత్రిక తెలియజేసింది. అయితే భారతదేశం తనకు తానుగా సహాయపడకపోతే మరింత ఉదారమైన సహాయం షరతుల వల్లకూడా దానికి ఏమీ లభించదని పత్రిక హెచ్చరించింది.

రూపాయిమూలకం విలువను తగ్గించాలన్న నిర్ణయం సాహసోపేతమైనదేకాని, దానివల్ల భారతదేశపు అర్థికసమస్యలలంత మాత్రాన పరిష్కారం కాబోవు. భారతదేశపు ఎగుమతులు ఆశించిన విధంగా పెరగలేదు. పారిశ్రామిక ఉత్పత్తికూడా అదేవిధంగా ఉంది.

విదేశీ పెట్టుబడులపై కొత్త ఆంక్షలను విధించడంద్వారాను, బ్యాంకులనుమ జాతీయం చేయాలనడంద్వారాను కాంగ్రెసులోసామ్యవాద సిద్ధాంతవేత్తలువాణిజ్యరంగానికిసంకర్యాలుకలుగజేయటంపట్ల వ్యతిరేకతను చూపుతున్నారు. క్లిష్టమైన ఆహారరంగంలో కట్టుబిట్టమైన ఆర్థిక సంబంధమైన చర్యలను తీసుకావడానికి శ్రీమతి ఇందిరాగాంధికి తగిన అధికారం లేకపోవటం స్పష్టంగా కన్పిస్తోంది.

భారతదేశంలోని రాజకీయ అధికారాన్ని గురించి ఫైనాన్షియల్ టైమ్స్ ఇలా వ్యాఖ్యానించింది. రాష్ట్రాల రాజకీయ అధికార ప్రాబల్యం ఎక్కువగా ఉంది. దానితో తిండిలేక అలమటిస్తున్న ప్రజలకోసం ఆహార ధాన్యాలను పంపించవలసిందిగా మిగులప్రాంతాలను న్యూఢిల్లీ ఒత్తిడిచేయలేకపోతున్నది. గోవధను ప్రోత్సహించడంద్వారా హిందూమత సిద్ధాంతాలను నిర్లక్ష్యం చేయడానికికూడా కేంద్రప్రభుత్వం భయపడుతున్నది. ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ సమయంలో దుర్భిక్షం వ్యాపించినట్లయితే భారతదేశపు ప్రజాస్వామ్యానికి అది అగ్నిపరీక్షే అవుతుంది. భారతదేశానికి సహాయం ఇదివరకంతగా అవసరమేకాని ఈపరి దాని అవసరాలకు సరిపడినంతగా మాత్రం సహాయం లభించకపోవచ్చు.

—:o:—

మైసూరుకు 5 వికెట్లకు 148 పరుగులు

బెంగుళూరు, నవంబర్ 6: దక్షిణ మండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో రెండవ రోజైన నేడు టీ వేళకు మైసూరు అయిదు వికెట్లకు 148 పరుగులు తీసింది.

కాంగ్రెసులో కె. బి. మీనన్ చేరిక

కాలికట్, నవంబరు 6: సమాజ సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యుడు అయిన డాక్టర్ కె బి మీనన్ తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి కాంగ్రెసులో చేరారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అబ్రహాం సమక్షంలో శ్రీ మీనన్ కాంగ్రెసు సభ్యత్వం స్వీకరించారు. ఆయన కాంగ్రెసు సాధనంగా ఆహ్వానించిందని శ్రీ అబ్రహాం పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఉస్తాద్ ఆస్రామ్ అంటారు

"అదీ Osram అవునే కాదో చూడడం మీకే లాభదాయకం" అని

వరిచేలకన్నదైనా, ఆడుకొనేటప్పుడైనా ఎక్కువ, తక్కువ లేకుండా సరిదిద్దిన పెంతుడు వుండడం అవసరం. మీ కార్యాలయంలోనైనా, లేదా ఇంటిలోనైనా ఇందుకు తగినట్టివి ఆస్రామ్ ల్యాంప్‌లు. వాటికి మన్నిక ఎక్కువ. ఎక్కువ కాంతి నివ్వగలవు. ల్యాంప్ ఉత్పత్తిలోను, లైటింగ్ విషయంలో ప్రపంచంలో అగ్రగామియైన జి.ఇ.సి. వారి అందదండలు కలిగిన మీకు విశ్వసింతదగిన ల్యాంప్‌నే కోరండి.

GEC మీకు హామీ

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

GEC/G/979

మంచి అవకాశము

ఉచితంగా

హాకోబా

ఎంబాయిడర్డ్ రెడీమేడ్ స్కర్ట్ బ్లౌజ లభిస్తుంది.



రూ. 150/- విలువగల హాకోబా ఎంబ్రాయిడర్డ్ వస్త్రాలు కొంటే

15-10-66 నుంచి 15-11-66 వరకు మీకు ఈ అవకాశం వుంటుంది.

టి. మంఘూరాం

టి. రతన్ బజార్, మద్రాసు-3

పాపీ కార్పొరేషన్ లిమిటెడ్, బొంబాయి వారు తయారు చేసే ఎంబ్రాయిడర్డ్ వస్త్రాల రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు హాకోబా.

RB/FC/170

వియత్నాంపై రష్యా, బ్రిటన్ చర్చలు

ఈ నెల 22 న బ్రిజ్నెవ్ మాస్కోపయనం

లండన్, నవంబర్ 6 :

వియత్నాం సమస్య, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం తదితర ప్రపంచ సమస్యలను గురించి చర్చించేందుకు బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జ్ బ్రౌన్ నవంబర్ 22, 23 తేదీలలో మాస్కో సందర్శిస్తారు.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో, శ్రీ బ్రెజ్నెవ్ ప్రధానంగా చర్చలు జరుపగలరని బ్రిటిష్ అధికారులు చెప్పారు. శ్రీ బ్రెజ్నెవ్ మాస్కో వెళ్లడం ఇదే ప్రథమం.

అమెరికా సేనలు వెంటనే వెనుదిరగాలి

ప్రావదా సూచన

మాస్కో, నవంబరు 5 : వియత్నాంనుంచి అమెరికా సేనలు వెంటనే వైదొలగాలని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు కోరింది.

వియత్నాం ప్రజలపై అమెరికా తలపెట్టిన యుద్ధం ముగిసేటట్లు చేయడానికి దక్షిణ వియత్నాంనుంచి అమెరికా సేనలు వెంటనే వైదొలగేటట్లు చేయడానికి ప్రజలంతా తమ పోరాటాన్ని విస్తృతం చేయాలని ఈ పత్రిక విజ్ఞప్తి చేసింది.

వియత్నాంలో శాంతికి జపాన్ కృషి

టోక్యో, నవంబరు 5 : వియత్నాంలో శాంతికి సంప్రదింపులు జరిగేటట్లు చేయటంలో జపాన్ తోడ్పడగలదని తాను విశ్వసిస్తున్నానని అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ విలియం బండీ నేడిక్కడ చెప్పారు.

అమెరికా విమానం కూల్చివేత

హాంగ్‌కాంగ్, నవంబరు 5 : నేడు అమెరికా విమానాన్ని ఉత్తర వియత్నాం దళాలు కూల్చివేసినట్లు ఉత్తరవియత్నాం వార్తాసంస్థ తెలియజేసింది.

వియత్నాంలో అమెరికా దళాలు 45 వేలమంది అమెరికన్ దళాలను 8 వేల మంది కొరియన్ దళాలను హవమ్మార్చినట్లు నవచైనా వార్తాసంస్థ తెలిపింది. సెప్టెంబరు నెలలో చిన్‌రాష్ట్రంలో 2118 మంది శత్రు సైనికులను హతమార్చినట్లు వియత్నాంలో నేడు పేర్కొన్నారు. 151 శత్రు విమానాలు, 150 సైనిక వాహనాలు ధ్వంసం చేసినట్లుగా ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెలిపింది.

ఆస్ట్రేలియా కెనడాలకు భారత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 6 . బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలోని ఆహారకొరతను నివారించడం కోసం ఆహారధాన్యాల సహాయం చేయడానికి అవకాశం కలదేమో పరిశీలించవలసిందిగా ఆస్ట్రేలియా, కెనడాలను భారత్ కోరుతున్నట్లు తెలుస్తున్నది.

ఆస్ట్రేలియా, కెనడాలలో గోధుమ నిల్వలు అపారంగా ఉన్నాయి. వచ్చే ఏడాది ఆహార సంక్షోభాన్ని గురించి భారత ఆహారమంత్రి చేసిన ప్రకటనన కెనడాప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

సరిహద్దులో రైతులపై పాకిస్తాన్ కాల్పులు

త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ సింగ్ వెల్లడి

కలకత్తా, నవంబర్ 6:

భారత్ పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో భారత భూభాగంలో వ్యవసాయదారులపై పాకిస్తాన్ కాల్పులు జరపడంద్వారా, వ్యవసాయంసాగకుండా నిరోధించడానికి యత్నిస్తున్నదని త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్ సింగ్ నేడు ఎమ్‌డబ్లు విమానాశ్రయంలో పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

అగర్తాలనుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన శ్రీ సింగ్, నవంబర్ 3 వ తేదీన పందొండు గ్రామీణులు వెస్టోలియాలోని తమ గ్రామంలో సేద్యం చేసుకోవడానికి వెళ్లగా, వారిపై పాకిస్తాన్ కాల్పులు జరిపిందని, అయితే ఎవరు గాయపడలేదు అని చెప్పారు. భారత దళాలు ఎదురు కాల్పులు జరపలేదని, పాకిస్తాన్‌కు నిరసన పత్రం పంపడం జరిందని ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి శరణార్థులు నిత్యం చొచ్చుకొని వస్తున్నందున, ఇప్పటికే ఆహారం కొరత ఎదుర్కొంటున్న తమ రాష్ట్రం తీవ్ర పరిస్థితి ఎదుర్కొంటున్నదని ఆయన తెలిపారు. దుర్గ పూజ తర్వాత ఈ పాక్ శరణార్థుల ప్రవేశం ప్రారంభమయిందని, తూర్పు పాకిస్తాన్ నుంచి ప్రతివారం పదినుంచి 12కుటుంబాలు త్రిపురలోకి ప్రవేశిస్తున్నవని ఆయన అన్నారు. వీరంతా తూర్పు పాకిస్తాన్‌లో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువలు అక్కడినుంచి వచ్చినట్నున్నారన్నారు.

త్రిపురలో పరిస్థితిని గురించి పునరావాస మంత్రికి తెలియజేయగా జరిగిందని ఆయన చెప్పారు. తమ రాష్ట్రంలో లోగడకంటే ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెసుకు ఎక్కువ విజయావకాశాలు కలవని చెప్పారు. శ్రీ సింగ్ రేపు ఢిల్లీ వెడులున్నారు.

కమూ నిస్టుల రాజీనామా

(1 వ పేజీ తరువాయి

ఇందుమూలంగా ఆదేశిస్తున్నది. శాసన సభలోని అతివాద కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి ఆ రాజీనామా పత్రాలను సభాపతికి అందజేస్తారు.

"ఈ ప్రకటనసెన్సర్‌క్యులర్‌గా భావించి, రవాణా కమ్యూనికేషన్ చిక్కుల దృష్ట్యా అవసరమైతే వార్తాహరుని ద్వారా లేదా వేరే జాప్యం లేకుండా రాజీనామా పత్రాలు పంపగలరని ఆశిస్తున్నాం .

శాసనసభలో 22 మంది అతివాద కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఉన్నారు. వారినాయకుడు టి. నాగిరెడ్డి, ఉపనాయకుడు శ్రీ జి. బాపనయ్య, శాసన సభ్యుడు శ్రీ సి.కె. నారాయణ రెడ్డి అప్పుడే రాజీనామాలు పంపినట్లు ఈ ప్రకటన తెలుపుతోంది.

మితవాద కమ్యూనిస్టుపార్టీ

ప్రకటన

మితవాద కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్‌నుండలి కార్యదర్శి తరపున శ్రీ టి. సత్యనారాయణ ఈ దిగువ ప్రకటన చేశారు: బదవ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్నంలో ఏర్పాటు చేయడానికి నిరాకరించి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రజాతి ఆశయానికి ద్రోహం చేసింది. ఈ ద్రోహం జరిగిన తరువాత కూడా కేంద్రంలోని ఆంధ్రమంత్రులు, రాష్ట్రమంత్రివర్గం తమ పదవులను పట్టుకుని ప్రాకులాడుతున్నారు. ఆంధ్రప్రజా వాణిని వారు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆంధ్రప్రజల శ్రేయస్సుకై పోరాడడంకంటే తమ పదవులపట్ల, పర్యశ్రేయస్సుపట్ల హెచ్చు ఆసక్తి చూపుతున్నారు.

పరిస్థితి ఇలా ఉన్నప్పుడు ఆంధ్రజాలికి కేంద్ర ప్రభుత్వం చేసిన నవాలును ఎదుర్కోవలసిన బాధ్యత ప్రతిపక్షాలన్నిటిమీదా ఉన్నది. బదవఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయడానికి కేంద్రం నిరాకరించినందుకు, కసాయి ధమన నీతికి, కాల్పులకు, హత్యాకాండలకు నిరసనగా,శాసన సభలో ప్రతిపక్షానికి చెందిన సభ్యులందరూ రాజీనామా చెయ్యాలని నేను భావిస్తున్నాను.

"శాసనసభలోని మితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, లోక్‌సభలోని ఆంధ్రసభ్యులలో మితవాద కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు తమసభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని నేను ఆదేశిస్తున్నాను.

"ఈ సభ్యులు తమ తమ సభాపతులకు ఉద్దేశించి రాజీనామా పత్రాలను నాకు తక్షణం విజయవాడ చిరునామాకు పంపాలి."

భీమవరం విద్యార్థుల నిరసన

భీమవరం, నవంబర్ 6—విశాఖ ఉక్కు కర్మాగారం విషయమై లోక్ సభలో ప్రధాని చేసిన ప్రకటనను ఇక్కడ విద్యార్థులకు తీవ్ర నిరాశకు కల్గించింది.

విశాఖకు సమగ్రమైన ఉక్కు కర్మాగారం వచ్చేవరకు నిరసన వ్రతం చేయడానికి విద్యార్థులు నిర్ణయించారు. రైళ్ళను మిమిపోలుసులు తదితర శకటాలు తిరుగుతున్నాయి. మొన్న వాల్తేరు తేదీన పబ్ కళాశాల డి. వై. ఎస్. పి. గార్లు విద్యార్థులను సహకరించవలసిందిగా కోరారు. రిజర్వు బందోబస్తు ఏర్పాటు అయింది. శనివారంనాడు నలుగురు నిరాహార దీక్ష పూనారు. (స్వవి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పరిశ్రమల శాఖ

టెండరు నోటీసు

ప్రసిద్ధినొందిన సంస్థలనుండి లేక P.W.D. 'A' క్లాసు కంట్రాక్టర్లనుండిగాని, ఈ దిగువ సూచింపబడిన పనులను జవహర్ ఆలోనగర్, నిజాయితీ పద్ధతి చేయుటకై సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండర్లు చెయమిత ఫారములలో దాఖలు చేయవలెను. ఫారములు ఈ దిగువ సంతకముచేసినవారి కార్యాలయంలో దరఖాస్తు చేసి రుసుములతో సొమ్ముచెలాను ద్వారా చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూలుసొమ్మును చలాను రూపమున "XXIX Industries 'a' Industries A. General recipts Cost of Tender schedules" క్రెడిట్ పద్ధతికు చెల్లించవలెను. వేరు చలానాద్వారా సేల్సుటాక్సును XII-A. Other taxes-Duties Other items-Salestax - మేజర్ హెడ్ క్రింద సూపరింటెండింగ్ ఇంజినీర్, పరిశ్రమల శాఖకు చెల్లించవలెను.
2. 'A'తరగతి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను దాఖలుచేసినవారికిమాత్రమే టెండరు షెడ్యూల్సు ఇవ్వబడును.
3. ఈ దిగువ సంతకము చేసినవారు యే ఒక్క టెండరుగాని అన్ని టెండర్లుగాని యేవిధమైన కారణము తెలుపకుండా నిరాకరించుటకు హక్కు గలిగియున్నారు.
4. R.C.C.నిర్మాణాంకులకై టెండరుచేయువారు తమ స్వంత డ్రాయింగులను, రేట్లను మరియు I.S.I. స్పెసిఫికేషనులు ఆధారముగా డిజైనులు సరఫరా చేయవలెను.

వరుస నెం.	పని పేరు	కాంట్రాక్టు మొత్తం సుమారు	కాంట్రాక్టు రకము	ఎర్నెస్టు మని భరావత్తు	టెండరు షెడ్యూలు వెల	టెండర్లు షెడ్యూలు అమ్మకపు కాలం	టెండర్లు ఇచ్చు కాలం	టెండర్లు తెరువబడు సమయము	పని పూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5	6	7	8	9	10
1.	రోడ్లు వేయుట ..	రూ. 2,30,000	K2	రూ. 5,750	రూ. పై 10—00 నుండి 50—20	21—11—66 నుండి 31—11—66 వరకు	1—12—66 వరకు సా. 3.30 గం.	1—12—66 సా. 4 గం.కు	3 నెలలు
2.	30 మీటర్లు వెడల్పు రోడ్లు వేయుట ..	1,58,000	—డిటో—	3,950	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—
3.	[illegible] నిర్మాణ డ్రైనులు వేయుట ..	1,03,000	—డిటో—	2,575	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—
4.	R.C.C. నిర్మాణాంకులు, 2 నుండి 20000 గాలన్లు పరిమాణము గలది.	80,000	LS	2,000	—డిటో—	15—11—66 వరకు 21—11—66 నుండి	—డిటో—	—డిటో—	నెలలు 3
5.	డ్రైనేజ డ్రైన్లు వేయుట, సెప్టిక్ ట్యాంకు, సంప్ వెల్ కట్టుట. ...	1,93,000	K2	4,950	—డిటో—	31—11—66 వరకు	—డిటో—	—డిటో—	నెలలు

(సం.) సయ్యద్ హసన్ అలీ,

సూపరింటెండింగ్ ఇంజినీర్,

స్పెషల్ సివిల్ ఇంజినీరింగ్ వర్కులు, పబ్లిక్ హెల్త్ శాఖ.

రెడ్‌హిల్స్, హైదరాబాద్.



ఇటీవల తుఫానులో మద్రాసు కూవమ్ నదీ ముఖద్వారంవద్ద మేటబట్టిన నౌక "స్టాన్‌టన్."

మీరట్‌లో విద్యార్థులపై పోలీసుల లాఠీ

అక్రమమని కాలేజి ప్రిన్సిపాల్ ఖండన

మీరట్, నవంబరు 5 : మీరట్‌లో కాలేజి విద్యార్థులు నేడు పూర్తేంపు జరపడానికి ప్రయత్నించగా అటకాయించిన పోలీసులకు, విద్యార్థులకు మధ్య సంఘర్షణ చెలరేగిన సమయంలో, పోలీసులు లాఠీఛార్జి, బాష్పవాయువు ప్రయోగం జరిపారు.

కాలేజి ఆవరణలోకి కూడా పోలీసులు ప్రవేశించి పెద్దఎత్తున సమూహాన్ని చెదరగొట్టారు. ఈ సంఘటనలో ఏడుగురు పోలీసులతోబాటు 33 మంది గాయపడ్డారు.

అనంతరం విద్యార్థులు కాలేజికి సమీపంగా వున్న పోస్టాఫీసుకు నిప్పుపెట్టారు. పోస్టాఫీసు పూర్తిగా భస్మీపటలమైంది.

పూర్తేంపు జరపడానికి విద్యార్థులు ప్రయత్నించలేదని, విద్యార్థులు ఇళ్ళకుపోకుండా పోలీసులు అటకాయించడంవల్ల సంఘర్షణ చెలరేగిందని కాలేజి ప్రిన్సిపాల్ ప్రకటించారు. పోలీసులు అటకాయించగా విద్యార్థులు కాలేజి ఆవరణలోకి తిరిగివచ్చారని, అయినప్పటికీ పోలీసులు కాలేజిలోకి ప్రవేశించి విద్యార్థులను, అధ్యాపకులను బాదడం ప్రారంభించారని ఈ సంఘటనలో వైస్‌ప్రిన్సిపాల్ కూడా గాయపడ్డారని ప్రిన్సిపాల్ తన ప్రకటనలో తెలియజేశారు.

ఎవరూ రెచ్చగొట్టకుండానే పోలీసులు కాలేజి ఆవరణలో ప్రవేశించి, విద్యార్థులను అధ్యాపకులను వివక్షతారహితంగా కొట్టారని, సైన్సు లేబొరేటరీలను, ఇతర కాలేజి ఆస్తులను ధ్వంసం చేశారని ఫిర్యాదు చేస్తూ, ముఖ్యమంత్రికి, ప్రిన్సిపాల్ టెలిగ్రామ్ పంపారు.

పోలీసుల చర్య, 'అటవికమైనదనీ, అనవిధంగా విద్యార్థులను అదుపు చేయడం పిరికపందలని ఆయన ఖండించారు.

1969 నాటికి దేశంలో పూర్తిగా మద్యనిషేధం

రాష్ట్రాలకు తగు ఉత్తర్వు చేయాలని కేంద్రానికి ఇండోర్ సభ విజ్ఞప్తి

ఇండోర్, నవంబర్ 6 : మహాత్మాగాంధీ శతజయంతి అయిన 1969 అక్టోబర్ రెండవతేదీగా రాష్ట్రాలలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాన్ని పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అఖిలభారత మద్యనిషేధ మహాసభ తీర్మానించింది.

రెండురోజులపాటు జరిగిన ఈ సభ నిన్ననే ముగిసింది. పైతీర్మానాన్ని రాజస్థాన్‌కు చెందిన శ్రీ గోకులభాయ్‌భట్ ప్రతిపాదించారు. మద్యనిషేధంపై కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని అమలు జరపవలసిందిగా కేంద్ర, రాష్ట్ర మంత్రి వర్గాలకు ఉత్తర్వు చేయాలని కాంగ్రెసు కార్యవర్గాన్ని కూడా ఈ తీర్మానంలో కోరారు. 1969 నాటికి తాము పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టనట్లు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 1967 ఆగస్టు 15 నాటికల్లా ప్రకటించాలని కోరారు.

—o:o—

అలహాబాద్ జిల్లాలో 144 సెక్షన్

అలహాబాద్, నవంబరు 5 : అలహాబాద్ జిల్లా కలెక్టరూ, జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ దశరథసింగ్ 144 సెక్షన్ విధించారు. ఈ ఉత్తర్వు 15 రోజులపాటు అమలులో వుంటుంది.

నేడిక్కడ జరిగిన అల్లర్ల సందర్భంగా రాత్రి 11—30 గంటలవరకు పోలీసులు మొత్తం ఇరవయ్యి విద్యార్థులను అరెస్టు చేశారు.

పి. యు. సి. వరకు ఉచిత విద్యాబోధన

మద్రాస్, నవంబర్ 4—కళాశాల విద్యను కూడ ఉచితంగా బోధించే విధానం విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ, ఇంటికు ప్రథమ శ్రేణిగా ప్రీ—యూనివర్సిటీ కోర్సులో ఉచిత విద్యా బోధన ప్రవేశపెట్టే నమ్మకమని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు శాసన పరిషత్ సమావేశంలో శ్రీ రాజఅయ్యర్ అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

అసలు ప్రశ్నను అడిగిన శ్రీ జి. కృష్ణమూర్తి, కళాశాల విద్యకు సంబంధించి ఫీజు నడుపాయాలు పొందే సందర్భంలో వెనుకబడిన తరగతులవారి వార్షిక ఆదాయ పరిమితిని 1500 రూపాయలనుండి పెంచే ప్రతిపాదన ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అలాంటి ప్రతిపాదన ఏదీలేదని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

—o:o—

ఫార్మోజాను నిస్సైన్య మండలం చేయాలి

అమెరికన్ న్యాయమూర్తి సూచన

న్యూజర్సీ, నవంబరు 5 : అమెరికా, చైనాల మధ్య సంబంధాల అభివృద్ధికి తొలివర్యగా ఫార్మోజాను నిస్సైనిక మండలంగా చేసి సమితి ఆధిపత్యంలో వుంచాలని అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి విలియం ఒడ్గ్లస్ నేడు సూచించారు.

అణ్వస్త్ర యుద్ధం నుండి ప్రపంచాన్ని రక్షించాలంటే అమెరికా, చైనాల మధ్య సమన్వయం ఆవశ్యకమని రాట్గర్స్ విశ్వవిద్యాలయం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ డగ్లస్ పేర్కొన్నారు.

అమెరికా యిప్పుడు మిగిలిన ప్రపంచంతో పాటు ప్రయాణం చేయటంలేదు. ప్రపంచ విప్లవం అటుమాస్కోలోగాని, యిటు పెకింగ్‌లోగాని, తయారు కాలేదని మనం గుర్తించాలి అని ఆయన పేర్కొన్నారు.

—o—

అమెరికన్ నౌకలో పేలుడు: 8 మందిమృతి

సైగాన్, నవంబరు 5 : గతరాత్రి ప్లాంక్లిన్ రూజవెల్ట్ అనే అమెరికన్ నౌకలో సంభవించిన పేలుడువలన 8 మంది చనిపోయినట్లు, మరో నలుగురికి గాయాలు తగిలినట్లు నౌకాశాఖ ప్రతినిధి ఒకరు నేడు పేర్కొన్నారు.

నూనె, రంగులు, హైడ్రాలిక్ ఆయిల్‌వున్న ఒక గదిలో మొదట నిప్పు అంటుకొన్నదని ఆయన పేర్కొన్నారు.

అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి

శ్రీ చిదంబరరెడ్డి రాజీనామా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 4:అనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఏ. చిదంబరరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి తమ రాజీనామాను పంపినట్లు అధికారరీత్యా తెలిసింది.

అనంతపురం జిల్లా కాంగ్రెసు కార్యవర్గపు అభ్యర్థులు జాబితాను సిఫారసు చేయడానికి సమావేశమైనప్పుడు శ్రీ జె. సి. నాగిరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి పంపిన ఒక జాబితాను చదివి దానిని కార్యవర్గము ఆమోదించాలని కోరారు. ఆసంగతి కార్యవర్గములోని అత్యధిక సంఖ్యాకులకు ఇష్టములేక పోయింది. అర్హులు వున్న ముఖ్యమంత్రి వర్గము బలము 12 కు పెరుగుటము, 12 గురువున్న సంజీవరెడ్డి వర్గము బలము ఆరుకు తగ్గడము జరిగింది.

శ్రీ సంజీవరెడ్డి పంపిన జాబితాపై శ్రీ సంజీవరెడ్డి వర్గములోనే అభిప్రాయ భేదాలు వచ్చినందువల్ల, శ్రీ చిదంబరరెడ్డి రాజీనామా యిచ్చారనుకుంటున్నారు.

—o:o—

నెల్లూరులో కొందరు విద్యార్థుల దీక్షా విరమణ

నెల్లూరు, నవంబరు 6 : నెల్లూరు కళాశాల విద్యార్థులు నిన్నరాత్రి వారి ఉపవాస ముగింపు నిమిత్తం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. శరణ్, డివైస్‌పి, పి. రామచంద్రరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంగన్న, పత్రికా ప్రతినిధుల సమక్షంలో దీక్ష విరమించారు.

కాళీ జనవర్‌లాల్ భారతి కాలేజీ విద్యార్థులు ఇతర విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

(వ్ర. వి.)

ఈ దీపావళికి

Carona కరోనా తో

తేలికగా నడవండి, తీపిగా నడవండి...

ఆకర్షణలాడే కాలమునకు సరియైన కానుక ఒక జత కరోనా చెప్పులు! ఎంతో సౌకర్యదాయకం. చాలా మన్నికైనవి. చాలా వివిధరకముల ఆకర్షణీయమైన ఆకారములు మరియు సమకాలనుండి ఎన్నుకోండి. కుటుంబములో ప్రతి ఒక్కరికీ ఒక జత!



కరోనా సాహు కంపెనీ లిమిటెడ్. రిజిస్టర్ ఆఫీస్: 221, దాదాభాయ్ నౌరోజి రోడ్, బొంబాయి-1.

LPE Arjun. 6547

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు:
ఉ॥ 6; మ॥ 1.50 సా॥ 7
ఆంగ్లంలో వార్తలు ఉ॥ 8:
మ॥ 1.30; సా॥ 6; రా॥9]

మంగళవారం, నవంబరు 8

హైదరాబాద్—ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని, 6.50 వాద్య గోష్ఠి 7.15 విజయవాడ వారి 7.45 సుమధుర సంగీత 11.45 ఉర్దూ పాఠశాలకు

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వార్తావాణి 1.40 చిత్ర పద్‌సే 2.00 లలిత సంగీతం

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వారి 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీర్ఘ 7.30 రేడియో వార్తావళి 7.45 సంగీతము 8.00 మీరు కోరిన పాటలు 9.30 విజయవాడ వారి 10.40 జన గణ మన.

హైదరాబాద్—బి

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.3 మీ
సా. 5.30 వందే మా. 10.40 నారుకు

89.42 మీ
ఉ. 6.00 ఎ వారి 11.45 ఎ వారి
మ. 12.30 ఎ వారి 2.10 గాన మధుర
సా. 5.30 ఎ వారి 7.15 ఎ వారి 9.30 ఎ వారి 10.4 జన గణ మన.

Printed and Published for Nagaswara Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Patrika Press (Andhra) Nagar Vijayawada-3 Editor S Sambhu P Phone: Vijayawada 5067 5240.

మద్రాసు—ఎ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 బజారు ధరలు 7.15 ఎమ్. వి. రమణ మూర్తి 8.30 వార్తలు

మ. 11.45 ఉర్దూ పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వార్తావాణి

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 పలు సీమలు 7.45 చిత్రలహరి 8.00 ఉభయ కుశలోపరి 8.15 రచయితలు ప్రచురణకర్తలు 8.45 ప్రాదేశిక సంగీతం 9.30 "పంపింగలూ—నన్నజాజులు" 10.35 జన గణ మన.

మద్రాసు—ఎ

413.7 మీ

ఉ 6.00 వందేమాతరం 6.40 బజారు ధరలు 6.45 సంగీతాభ్యాసం 7.30 ఎ. శ్రీనివాసరావుతో 8.45 గీతమంజరి 9.15 వీణ 9.45 ఎల్. కృష్ణన్ 10.00 మధురగీతం

మ. 12.30 పాఠశాలకు 1.00 స్త్రీలకు 1.40 వాద్య గోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 వీణ 6.20 చిత్రగానం 6.45 నాటిక 8.00 ఎ. మయూరవల్లి, ఎ. కావ్య 8.30 ఎ. పి. కోపల 8.45 వాద్య సంగీతం 9.15 బి. రాజం అయ్యర్ 10.30 చిత్రగానం 11.00 వార్తావాణి 11.30 ఏయిరిస్ 12.00 జన గణ మన.

మద్రాసు—బి

211.3 మీ

ఉ. 6.00 ఎ వారి 6.45 ఎ వారి 7.15 సంగీత మంజరి 7.30 ఎ వారి

మ. 1.00 పాశ్చాత్య సంగీతం

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.20 స్థానిక ప్రకటనలు 6.45 ఎ వారి 7.15 తమిళ మారక నిలవ 7.30 గీతమాలిక 8.00 ఎ వారి 8.40 వాద్య సంగీతం 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 జన గణ మన.

ఆర్థిక పరిస్థితికి బ్యాంకుల చేయూత

లోక్‌సభ ఉపసభాపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 5 : దేశపు ఆర్థిక సాధికారతకు తగినట్లుగా బ్యాంకులు వ్యవహరించాలని లోక్‌సభ ఉపసభాపతి శ్రీ ఎన్. వి. కృష్ణమూర్తిరావు నేడు పేర్కొన్నారు.

దేశంలో ఆర్థిక క్లిష్టపరిస్థితి నెలకొని వున్నదనీ, యీ సమయంలో బ్యాంకులు ముఖ్యపాత్రను వహించాలనీ కెనడా బ్యాంకు వజ్రోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ శ్రీకృష్ణమూర్తి రావు పేర్కొన్నారు.

—o:o—

39 మంది పాకిస్తానీయులు అరెస్టు

బషీర్హాట్ (ప. బెంగాల్), నవంబరు 5: తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో 24 పరగణాల జిల్లాలోని బషీర్హాట్ సబ్‌డివిజన్‌లోకి అనుమతిపత్రాలు లేకుండా ప్రవేశించినందుకు గాను గడచిన రోజు 39 మంది పాకిస్తానీయులను అరెస్టు చేశారు.

వారివద్దనుంచి కొంత బంగారాన్ని, అనేక పాస్‌బుక్‌పేస్‌లను, చేతిగడియారాలను స్వాధీనపరచుకున్నట్లు పోలీసు అధికారులు చెప్పారు.

అస్సాంలో అక్రమప్రవేశానికి పాక్‌దుండగుల యత్నం

షిల్లాంగ్, నవంబర్ 5 : గత కొద్ది రోజులుగా నౌగాంగ్ జిల్లాలో 21 మంది పాకిస్తాన్ దుండగులు అక్రమంగా ప్రవేశించినట్లు పోలీసులు కనుగొన్నారని నేడిక్కడ అధికారవర్గాలద్వారా తెలియింది.

ఇందులో 100 మంది పాకిస్తాన్ దుండగులు కనుగొన్నారు.

దుండగులలో చాలామందిని తిరిగి పాకిస్తాన్‌లోకి పంపివేశారు.

రాష్ట్రంలో పాకిస్తాన్ అక్రమ ప్రవేశకులకు సంబంధించిన పరిశోధనను అస్సాం ప్రభుత్వం తీవ్రం చేయింది.

శాంతియుత జీవనమే లావోస్ ప్రజల వాంఛ

ఢిల్లీలో పౌరసన్మానానికి బదులుచెబుతూ లావోస్‌రాజు వాంగ్ సవాంగ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 5

జనీవా ఒప్పందాలద్వారా, అంతర్జాతీయ అజమాయిషీ సంఘంద్వారా లభించిన హామీలకింద శాంతియుతంగా తటస్థ వైఖరితో జీవించాలన్నదే తమ వాంఛలని లావోస్ రాజు వాంగ్ సవాంగ్ నేడిక్కడ ప్రకటించారు.

తమ చిన్న లావోస్ ప్రజలు తమ శ్రేయోభివృద్ధికి కృషిచేయడానికి వీలుకలుగుతుందని ఆయన అన్నారు. తమకు జరిపిన పౌర సన్మానానికి లావోస్ రాజు సమాధానమిస్తూ, తమ దేశం చాలా చిన్నదని, దానికి కూడా సమస్యలు కలవని అన్నారు.

కేంద్రదేశీయాంగమంత్రి శ్రీ జి.ఎల్. నందా ఈ సందర్భంతో మాట్లాడుతూ, లావోస్—భారతదేశం మధ్య నెలకొన్న సంస్కృతి, మైత్రి సంబంధాలను గురించి ప్రస్తావించి లావోస్‌కు భారత్ చేయగలిగిన సహాయం చేయగలదన్నారు. లావోస్ ప్రజల బాధలను భారత్ అర్థంచేసుకున్నదని ఆయన చెప్పారు.

లావోస్ రాజు తమ ఉపన్యాసం కొనసాగిస్తూ, భారత ప్రజలు, వారిసిద్ధాంతాలు, ఇక్కడి సంస్థలు దేశానికి గర్వకారణమని, ఢిల్లీ గత చరిత్ర గర్వింపదగినదని, భారత్ తమ సందర్శకుగర్వించ వచ్చునని ప్రశంసించారు.

భారత జాతీయ పునర్నిర్మాణ కృషి అర్థికాభివృద్ధి కృషి అభినందించ దగినదని, ఆ ప్రభుత్వం పట్ల తమకు ఉన్నత గౌరవభావం కలదని ఆయన చెప్పారు.

ఢిల్లీ మేయర్ నూరుద్దీన్ అహ్మద్ సన్మాన పత్రం సమర్పించారు. ఢిల్లీ పౌరుల తరపున దుంపవు లాంతరు, కాశ్మీర్ శాలువ బహూకరించారు.

వాటికన్‌నగరం, నవంబరు 5: ప్రపంచంలోని 55 కోట్ల రోమన్ కాతలిక్‌లను, 4 కోట్ల 50 లక్షల ఆంగ్లికన్‌లను ఏకం చేయటానికి వచ్చే జనవరిలో ఇటలీలో ప్రాథమిక చరలుజరుపుతాయనినేడువాటికన్ ప్రకటించింది.

అతక్కువ ఖరీదు రేడియో అయినంత మాత్రాన, స్టేషన్లన్నీ సరీగా రావా ? నా ఫిలిప్స్ రేడియో చూడండి!"

"ప్రపంచంలోని ఏ స్టేషను మీరు వినాలన్నా, నా ఫిలిప్స్ రేడియోలో హాయిగా స్పష్టంగా వినవచ్చు. ఫిలిప్స్ రేడియోను మీరు ఎప్పుడూ తేలికగా చూడవద్దు. మా ఇంట్లో ఆడవారు పిల్లలు సహితం రేడియోను పెట్టి హాయిగా ఆనందిస్తుంటే మొదట్లో నాకే ఆశ్చర్యం వేసిందంటే నమ్మండి. ఫిలిప్స్ యిచ్చే శ్రావ్యమైన సంగీతం అలాంటిది. కాబట్టి, ఎప్పుడూ ధర తక్కువైనంత మాత్రాన, రేడియో నాసి రకమని అపోహపడవద్దు."

ఫిలిప్స్ వారికి వారు తయారుచేసే ప్రతి రేడియో అద్భుతంగా పనిచేసేలా చేయటం ఎట్లా సాధ్యమయిందో?

ప్రపంచ వ్యాప్తమైన వారి పరిజ్ఞానము, రేడియోలు తయారుచేయటంలో వారికున్న సాటిలేని అనుభవంవల్లా, "రేడియోలో వుపయోగించే విడిభాగాలు నాణ్యమైనవైతే, రేడియోలు బాగా పనిచేయున"ని ఫిలిప్స్ వారికి తెలుసు.

అందువలన వారి రేడియోలు, ఏ లోపాలు లేకుండా, భారత దేశపు శీతోష్ణ పరిస్థితులలో బాగా పనిచేయాలని ప్రత్యేకంగా తీర్చి దిద్దిన విడిభాగాల్ని 500కు పైనే భారత దేశంలో ఫిలిప్స్ వారు తయారుచేస్తున్నారు. విప్లవాత్మకమైన క్రొత్త పోకడలతో, అధునాతనమైన ఫిలిప్స్ రేడియోల సర్క్యూట్ డిజైనులతో సరితూగేలా యీ విడిభాగాలు తయారుచేయబడ్డాయి. అందువలన, ఏ ఫిలిప్స్ రేడియో అయిననూ, ధరతో నిమిత్తం లేకుండా సమ్మకంగా పనిచేస్తుంది.

ఫిలిప్స్ నాణ్యమైన రేడియోలను తయారుచేయటం మాత్రమే కాక, అవసరమైనప్పుడు, నిపుణుని సహాయంగూడ మీకు లభ్యమయేలా చూస్తున్నారు.

కొన్ని వందల విడిభాగాలున్న యీ ఫిలిప్స్ రేడియో చిత్ర విచిత్రమైన ఓ ఇంజనీరింగ్ సాధనం. అన్ని మెషీన్లలాగే దీనికి అప్పుడప్పుడు నిపుణుని సహాయం కావాలి. ఇలాంటి సహాయం సులభంగా లభించేలా ఫ్యాక్టరీలో శిక్షణ పొందిన ఆథరైజుడు ఫిలిప్స్ డీలర్లను దేశమంతటా ఏర్పాటు చేసారు. మీ ఫిలిప్స్ రేడియో, ఏ ఇబ్బందీ లేకుండా పనిచేసేలా చూడ్డానికి, ఈ నిపుణులు సిద్ధంగా వుంటారు. ప్రతి ఫిలిప్స్ రేడియోతో ఓ గ్యారంటీ కార్డు యిస్తారని గుర్తుంచుకోండి. భారత దేశంలో మీ ఫిలిప్స్ రేడియోను ఎక్కడ కొన్నప్పటికీ, గ్యారంటీ కాలంలో, నిపుణుని సహాయం ఉచితంగా లభిస్తుంది. మీరు ఫిలిప్స్ రేడియో కొన్నప్పుడు, మర్చిపోకుండా, గ్యారంటీ కార్డు అడిగి తీసుకోండి.

PHILIPS

శ్రేష్ఠతే చూచేది ? పొందండి
ఫిలిప్స్ రేడియో

JWT/PHR/31